ప్రజాశక్తి

బుధవారం 15 అక్టోబర్ 2025 8 పేజీలు


ఎన్‌టిఆర్


కృష్ణా

పోర్టు నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం

- గడువు పొడిగింపునకు ప్రతిపాదనలు
- పూర్తయిన పనులు 49 శాతమే
- తాజాగా రైల్వే కనెక్టివిటీకి కేంద్రం ఆమోదం



ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టు సంస్థ మేఘా తీవ్ర జాప్యం చేస్తోంది. పోర్టు నిర్మాణ పనులు 2023 ఏప్రిల్ 21, ప్రారంభమయ్యాయి. ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్మాణ పనులు 30 నెలల్లో పూర్తి చేయాలి. దీని ప్రకారం ఈ ఏడాది అక్టోబర్ 20వ తేదీనాటికి కాంట్రాక్టు సంస్థ పూర్తి చేయాలి. ఈ నేపథ్యంలో మరో వారం రోజుల్లో పోర్టు నిర్మాణ గడువు ముగియనుంది. అయితే ఇప్పటికి 49 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. తొలిదశలో పోర్టు నిర్మాణంలో భాగంగా నాలుగు బెర్తుల పనులను మేఘా ఇంజినీరింగ్ కంపెనీ రూ.3,668.70 కోట్లకు టెండర్ దక్కించుకుంది. ఈ మొత్తంలో రూ.1,79,766.70 కోట్ల విలువైన 49 శాతం పనులు పూర్తి చేసింది. ఈ సంస్థకు ప్రభుత్వం రూ.1,420 కోట్లు చెల్లించింది. నార్త్, సౌత్ బ్రేక్ వాటర్ పనులు 79 శాతం, సముద్రంలో మట్టి డ్రెడ్జింగ్ పనులు 27 శాతం, నాలుగు బెర్తుల పనులు 55 శాతం, అంతర్గత రోడ్లు, వేర్‌హౌస్ (గోదాములు) కాంపౌండ్ వాల్, సరుకు స్టాకింగ్ ప్లాట్ ఫార్మ్ తదితర ఆఫ్ షోర్ ఫెసిలిటీ పనులు 20 శాతం మాత్రమే కాంట్రాక్టు సంస్థ పూర్తి చేసింది. 30 నెలల్లో కేవలం 49 శాతం పనులు మాత్రమే పూర్తి చేసిన ఈ సంస్థ మరో 15 నెలల్లో 51 శాతం పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఈక్రమంలో పోర్టు పనుల్లో వేగం పెంచాల్సి ఉంటుంది.

రైల్వే కనెక్టివిటీకి కేంద్ర ఆమోదం

పోర్టుకు మౌలిక వసతులను ప్రభుత్వం కల్పించాల్సి ఉంది. జాతీయ రహదారులు 216కు, 65కు అనుసంధానం వంటి పనులు జరుగుతున్నాయి. విద్యుత్, నీటి సరఫరా తదితర సదుపాయాల కల్పన పనులు కేవలం 6 శాతం మాత్రమే జరిగాయి. తాజాగా మచిలీపట్నం పోర్టు నుంచి చిలకలపూడి రైల్వేస్టేషన్ మీదుగా పెడన రైల్వేస్టేషన్ వరకు రైలు కనెక్టివిటీకి సంబంధించిన ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించిన పనులు ప్రారంభం అవుతాయని మారిటైమ్ బోర్డు అధికారులు (మిగతా 2లో)

మెట్రోతో ట్రాఫిక్ కష్టాలు తీరేనా?

- వేల కోట్ల ఖర్చుతో ప్రయోజనం పరిమితమే !
- ప్రత్యామ్నాయాలెన్నో



విజయవాడ మెట్రోరైలు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.4 వేల కోట్లతో ఇటీవల టెండర్లు పిలిచింది. 2014-2019లో అప్పటి టిడిపి ప్రభుత్వం ఈ మెట్రో రైలుపై కొంత కసరత్తు చేసింది. మెట్రోరైల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం మెట్రో రైలు ప్రతిపాదనను పట్టించుకోలేదు. అయితే మళ్లీ టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గత ఏడాది అధికారంలోకి రావడంతో ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. రెండు దశల్లో మెట్ర రైలు ప్రాజెక్టు చేపడతామని ప్రకటించింది. మొదటిదశలో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ నుండి 22 స్టేషన్లతో 25.9 కిలో మీటర్ల మేర ఏలూరు రోడ్డు (కారల్‌మార్క్స్ రోడ్) మీదుగా గన్నవరం వరకు, అలాగే అదే బస్‌స్టేషన్ నుండి 11 స్టేషన్లతో 12.5 కిలో మీటర్ల మేర బందరు రోడ్డు (మహాత్మాగాంధీ రోడ్) మీదుగా పెనమలూరు వరకు చేసేలా ప్రణాళిక రూపొందించింది. మొత్తం 38.4 కిలోమీటర్ల దూరం ఉంటుంది. అలాగే రెండో దశలో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ నుండి అమరావతి వరకు 18 స్టేషన్లతో 27.8 కిలో మీటర్లు వేస్తామని చెబుతోంది. ఈనేపథ్యంలో ప్రస్తుతం మొదటిదశ నిర్మాణానికి టెండర్లు పిలిచింది. అయితే ఈ ఖర్చు ఇంతటితో ఆగదు. రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్టుకయ్యే ఖర్చుపై ప్రభుత్వానికి ఇప్పటికీ సరైన అంచనా లేదు. ఉదాహరణకు చూస్తే... హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును మొదటి దశలో 72 కిలో మీటర్ల మేర నిర్మించారు. దీని నిర్మాణానికి 2017లోనే రూ.18,800 కోట్లు ఖర్చయింది. అంటే కిలో మీటరు అయిన ఖర్చు రూ.261 కోట్లు. విజయవాడ మెట్రో రైలు దూరం మొత్తం 38.4 కిలో మీటర్లు. 2017 నాటి ధరల ప్రకారం చూసినా రూ.10,022 కోట్లు ఖర్చవుతుంది. ఈనాటి రేట్ల ప్రకారం ఇది మరింతగా పెరిగే అవకాశం ఉంది.

నగరవ్యాప్తంగా ట్రాఫిక్ సమస్య

నగరంలో ట్రాఫిక్ సమస్య కేవలం బందరు రోడ్డు, ఏలూరురోడ్లకే (మిగతా 2లో)

టెండర్ల గడువు పొడిగింపు

విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ టెండర్ల స్వీకరణ గడువును ఆంధ్రప్రదేశ్ మెట్రోరైల్ కార్పొరేషన్ (ఎపిఎంఆర్‌సి) ఈనెల 24 వరకు టెండర్ల పొడిగించింది. కాంట్రాక్టు సంస్థల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.

మొదటి దశ కారిడార్లు

1 ఎ : పండిట్ నెహ్రూ బస్టాండ్ - గన్నవరం

1 బి : పండిట్ నెహ్రూ బస్టాండ్ - పెనమలూరు

దూరం : 38.4 కిలో మీటర్లు

అంచనా వ్యయం : రూ.11,009 కోట్లు. దీనిలో భూసేకరణ ఖర్చు : రూ.1,152 కోట్లు (ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది.)

రెండో దశ కారిడార్

పండిట్ నెహ్రూ బస్టాండ్ - అమరావతి (రిజర్వాయర్ స్టేషన్)

దూరం : 27.8 కిలో మీటర్లు


మీడియా సమావేశంలో ఎన్.సిహెచ్.శ్రీనివాస్, ఎ.వెంకటేశ్వరరావు, ఎం.మహేష్

పని గంటల పెంపును ఉపసంహరించాలి

సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా మహాసభ తీర్మానం

కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పని గంటల పెంపుపై పోరాడాలని, కార్మికుల కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా 12వ మహాసభ తీర్మానించింది. ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలో ముగిసిన మహాసభలో చేసిన తీర్మానాలను సిఐటియు జిల్లా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్.శ్రీనివాస్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ స్కీం వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ చట్టం, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం, ప్రసూతి సెలవుల చట్టం అమలు చేయాలని మహాసభ తీర్మానించిందని వివరించారు. ఆటో, ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ఎన్‌టిటిపిఎస్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ (మిగతా 4లో)

పోర్టు నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం

చెబుతున్నారు.

గడువు పొడిగింపునకు ప్రతిపాదనలు పంపాం : పల్లారావు, మారిటైమ్ బోర్డు ఇఇ, మచిలీపట్నం

పోర్టు నిర్మాణ పనులు 49 శాతం పూర్తయ్యాయి. 2026 డిసెంబర్ 31 వరకు గడువు పొడిగించాలని ప్రతిపాదనలు పంపాము.

CHANGE OF NAME

I, SAPNA, W/o. SANJAY KUMAR JAIN **(Old Name)**, residing at D.No. 11-16-33, Flat No.101, Sreelatha Towers, Singarajuvari Street, Kothapeta, Vijayawada, NTR District, Andhra Pradesh - 520001. My Name has been changed to **SAPNA DEVI, W/o. SANJAY KUMAR JAIN (New name)**. Here after my name is known as **SAPNA DEVI, W/o. SANJAY KUMAR JAIN (New name).**

పేరు మార్పు / సవరణ

నేను నల్లబోతు వెంకటేశ్వర్లు, నివాసం: డోర్ నెం.రామలం బజారు, ఏనుగుపాలెం, పిట్టలబండ, గుంటూరుజిల్లా.

ప్రస్తుతం నా కుమారుడి ఆధార్‌కార్డులో అతని పేరు నల్లబోతు నితీష్ అని తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు 10వ తరగతి మార్కుల జాబితా ప్రకారం పేరు సవరణ చేయగా **నల్లబోతు నితీష్ కుమార్** S/o **నల్లబోతు వెంకటేశ్వర్లు (Nallabothu Nitish Kumar S/o Nallabothu Venkateswarlu)** గా మార్పు చేయుట జరుగుతుంది. కావున నేటి నుండి నా కుమారుడి పేరు నల్లబోతు నితీష్‌కుమార్ గా పిలువబడును. ఆధార్‌లో మార్పు కొరకు.

CHANGE OF NAME

I, MEYIMUNN BEGUM, W/o. **MOHAMMAD SANAVULLAH (Old Name)**, residing at D.No.4/6, 4th Ward, Munshi Abdul Raheem Street, Pedana, Krishna District. My Name has been changed to **MAIMUNA BEGUM, W/o. MOHAMMAD SANAVULLAH (New name)**. Here after my name is known as **MAIMUNA BEGUM, W/o. MOHAMMAD SANAVULLAH (New name).**

CHANGE OF SURNAME AND NAME

I, MOHAMED SANAULLAH SAHEB, S/o. MOHAMED USMAN SAHEB (Old Name), residing at D.No.4/6, 4th Ward, Munshi Abdul Raheem Street, Pedana, Krishna District. My Name has been changed to **MOHAMMAD SANAVULLAH, S/o. MOHAMED USMAN SAHEB (New name)**. Here after my name is known as **MOHAMMAD SANAVULLAH, S/o. MOHAMED USMAN SAHEB (New name).**

మెట్రోతో ట్రాఫిక్ కష్టాలు తీరేనా?

(మొదటి పేజీ తరువాయి)

పరిమితం కాదు. నగరవ్యాప్తంగా ఈ సమస్య ఉంది. నగరం తీవ్ర ట్రాఫిక్ రద్దీకి ప్రధానంగా 11 కారణాలున్నాయి. 1.పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా ఫ్లైఓవర్లు, ఆర్‌యుబిలు లేకపోవడం, 2.రోడ్ల డివిజన్ సరిగా లేకపోవటం, 3.పాదచారులకు ఫుట్‌పాత్‌లు లేకపోవటం, 4.రోడ్లు దాటడానికి అవసరమైన చోట్ల ఆర్‌ఒబిలు లేదా ఆర్‌యుబిలు లేకపోవడం. 5.ట్రాఫిక్ నిబంధనలను సూచించే చిహ్నాలు, గుర్తులు సరిగా లేకపోవటం, 6.నగరంలో ఆధునిక పార్కింగ్ వసతులు లేకపోవటం, 7.వేగపరిమితి బోర్డులు లేకపోవటం, 8.డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై సరైన అవగాహన లేకపోవటం, 9.డ్రైవర్లకు సరైన శిక్షణ లేకపోవటం, 10.నగర విస్తరణ సరైన రీతిలో జరగకపోవటం, 11.నగరంలో గుండా వెళ్లే మూడు ప్రధాన కాల్వలు, బుడమేరుపై ఎన్నాళ్లుగానో అదనంగా వంతెలను నిర్మించకపోవడం. రాష్ట్ర విభజన అనంతరం ఫ్లై ఓవర్లలో మాత్రమే పాక్షికంగా పురోగతి కనుపించింది. బెంజ్‌సర్కిల్, దుర్గగుడి వద్ద రెండు ఫ్లైవోవర్లు నిర్మించారు. బెంజ్‌సర్కిల్ ఫ్లైవోవర్ కేవలం జాతీయ రహదారిపై వెళ్లే ట్రాఫిక్‌కు కొంత ఉపశమనం కలిగించడానికే పరిమితమైంది. అలాగే దుర్గగుడి ఫ్లై ఓవర్ కేవలం ఇంద్రకీలాద్రి వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికే ఉపయోగపడుతోంది. అటు కుమ్మరిపాలెం సెంటర్ ట్రాఫిక్‌కు, ఇటు వన్‌టౌన్ నుండి బస్‌స్టేషన్ వరకు ఉండే ట్రాపిక్‌కు పెద్దగా ఉపయోగపడడంలేదు. ఈ నేపథ్యంలో సింగ్‌నగర్ ఫ్లైవోవర్‌కు అదనంగా రెండో ఫ్లైవోవర్, అలాగే వాంబే కాలనీ వద్ద ఫ్లై ఓవర్ లేదా ఆర్‌యుబి నిర్మాణాల ఆవశ్యకత ఉంది. పదేళ్లకుపైగా పిల్లర్లస్థాయికే పరిమితమైన గుణదల వద్ద ఫ్లైవోవర్‌ను పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. చిట్టినగర్ సెంటర్ నుండి రైల్వే ట్రాక్‌ల మీదుగా బిఆర్‌టిఎస్ రోడ్డు వరకు (ఎర్రకట్ట స్థానంలో) నూతన ఫ్లైవోవర్ నిర్మించాల్సి ఉంది. నగరంలో పాదచారులకు విధిగా ఫుట్‌పాత్‌లు నిర్మించాలి. అలాగే నగరంలో వాహనాల నిలుపుదలకు సరైన పార్కింగ్ వసతులు లేవు. అందువల్ల ఆధునిక పార్కింగ్ లాట్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. రోడ్లపై ట్రాఫిక్ చిహ్నాలు, గుర్తులు ఖచ్చితంగా ఏర్పాటు చేసి వాటిని కచ్చితంగా అమలు చేయాలి. ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు సరైన అవగాహన కల్పించాల్సి అవసరం ఉంది. అన్నివైపులా సౌకర్యాలతో నగర విస్తరణ జరిగేలా చర్యలు చేపట్టాలి. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజి వ్యవస్థను మెరుగుదల చేసి రోడ్లపై వర్షం నీరు నిలబడకుండా చేయాలి. నగరవ్యాప్తంగా రోడ్డు వ్యవస్థను సక్రమంగా నిర్వహించి మారుమూల ప్రాంతాలకు కూడా సిటీ బస్సులు నడిపితే వ్యక్తిగత వాహనాలు తగ్గుతాయి. ఫలితంగా వాహనదారులకు ఖర్చు, వాయు కాలుష్యం తగ్గుతాయి. కొన్ని ప్రధాన రోడ్లలో ట్రాం వేలను కూడా వేయవచ్చు. మెట్రోరైలుకు చేసే ఖర్చుతో వీటిని ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

వ్యక్తిగత వాహనాల కన్నా మెట్రోరైలులో ప్రయాణం చౌక అని చెబుతున్నారు. ఇది వాస్తవం కాదని హైదరాబాదు మెట్రో స్పష్టం చేస్తోంది. సికింద్రాబాద్ నుండి మియాపూర్‌కు 17 కిలోమీటర్లు. మెట్రోరైలు ఛార్జి 61 రూపాయలు. అదే సికింద్రాబాద్ నుండి లింగంపల్లికి ఎంఎంటిఎస్ రైలు (లోకల్ రైలు) దూరం 20 కిలో మీటర్లు. దీని ఛార్జి కేవలం 10 రూపాయలు మాత్రమే. దీనిని బట్టి చూస్తే మెట్రో రైలు ఛార్జి చౌకకాదని అర్థమవుతోంది. అత్యధిక దూరం వెళ్లినప్పుడు మాత్రమే వ్యక్తి గత వాహనం కన్నా మెట్రో రైలు కొంత చౌకగా ఉంటుంది. విజయవాడ నగర పరిధి చాలా పరిమితమే. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రణాళికతోకాకుండా మెట్రోరైలు లక్ష్యం మార్చుకుంటే కొంత ప్రయోజకరంగా ఉంటుంది. ఢిల్లీ, కోల్‌కతా, హైదరాబాద్ వంటి మహా నగరాలు. వాటిని ఎటుచూసినా సుమారు 50 నుండి 100 కిలో మీటర్లు ఆపైన పరిధి కలిగి ఉంటాయి. అక్కడ నగరం లోపల ట్రాఫిక్ ఇబ్బందిని అధిగమించటమే మెట్రోరైల్ లక్ష్యంగా ఉంది. కానీ విజయవాడ నగరం ఎటు చూసినా 10 నుండి 15 కిలోమీటర్లు పరిధి మాత్రమే ఉంది. దీని కోసం వేల కోట్లు ఖర్చు పెట్టి మెట్రో రైలు వేయనవసరం లేదు. నిర్దిష్టమైన చర్యల ద్వారా అదే ఖర్చుతో లేదా అంత కంటే తక్కువ ఖర్చుతో నగరవ్యాప్తంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయవచ్చు. బందరు రోడ్డు, ఏలూరు రోడ్లలో మెట్రోరైల్ వేయటం వల్ల రోడ్లు ఇరుకు కావటం మినహా, పూర్తిగా ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు. పైగా ఈ రెండు రోడ్లలో మెట్రోరైల్ లాభసాటికూడా కాదు. ఆచరణీయం కూడా కాదు. అందువల్ల నగర విస్తరణ లక్ష్యంగా పెట్టుకుని విజయవాడ – ఆగిరిపల్లి లేదా నూజివీడు, విజయవాడ – పెద అవుటపల్లి, విజయవాడ – జి.కొండూరు లేదా మైలవరం, విజయవాడ – నందిగామ వైపు, విజయవాడ – కంకిపాడు, విజయవాడ – అమరావతికి జాతీయ రహదారుల వెంట కాకుండా గ్రామాలను కలుపుతూ మెట్రో రైలు నిర్మిస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. దీంతో గ్రామాల నుండి విజయవాడకు వేగవంతమైన, నిరాటంకమైన రవాణా సౌకర్యం ఏర్పడుతుంది. విజయవాడలో ప్రత్యేక అవసరాలు లేనివారు నగరంలో కాకుండా మెట్రోరైల్ మార్గం వెంట గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంది. తద్వారా నగరంపై వత్తిడి తగ్గుతుంది. మెట్రోను ఆసరా చేసుకొని చిన్న పరిశ్రమలు కూడా ఆయా ప్రాంతాల్లో వచ్చి అక్కడా అభివృద్ధి జరుగుతుంది. అనంతరం ఆ ప్రాంతాలను విజయవాడలో కలిపి గ్రేటర్‌గా చేస్తే నగర విస్తరణ అన్ని వైపులా సమంగా జరుగుతుంది. మెట్రో రైలుకూడా లాభసాటిగా, ఆచరణీయంగా ఉండి అభివృద్ధికి దోహదపడుతుంది.

- ఎం.వి.ఆంజనేయులు, నగర కార్యదర్శి, టాక్స్ పేయర్స్ అసోసియేషన్, విజయవాడ.

జగ్గయ్యపేట పురపాలక సంఘం, ఎన్టీఆర్ జిల్లా,
ఇ–ప్రొక్యూరుమెంట్ టెండర్ నోటీసు

Roc.No.45/2025 /E1, **Dt:14.10.2025**

జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిదిలో 12 పనులకు గాను సాధారణ నిధుల నుండి రూ. 51.99 లక్షలతో సి.సి. రోడ్లు, పైపు లైను లు, 110 mm HDPE పైప్ లైన్ లీకెజేస్, స్విమ్మింగ్ పూల్ & లేబర్ సరఫరా, ట్రాక్టర్ జలిక్ ఇంటింటి చెత్త సేకరణ, రిపేరింగ్ మహీంద్రా 605 DI ARJUN ULTRA 1 ఇంజిన్ & బుల్ మిషన్, రిపేరింగ్ మినీ కంపాక్టర్ ఇంజిన్ మరియు కంప్యూటర్స్, ప్రింటర్స్ & స్కానర్ సరఫరా చేయుటకు ఇకూరుమెంటు టెండర్లను కోరబడుచున్నవి. కావున సదరు ఇ–ప్రొక్యూరుమెంటు టెండర్లను ది. 15.10.2025వ తేది ఉదయం గం.11.00 నుండి ది.18.10.2025వ తేది మధ్యాహ్నం 3.00 వరకు https://tender.apeprocurement.gov.in ద్వారా దాఖలు చేసుకోనవలసినదిగా తెలియజేయడమైనది.

Sd/- Commissioner,
Jaggayyapet Municipality.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మచిలీపట్నం బ్రాంచ్ (00874) కృష్ణాజిల్లా -521001 ఫోన్ : 9290593686
బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టుపెట్టి తీసుకున్న ఋణము గడువు తీరిననూ చెల్లించలేదు. సదరు వ్యక్తులకు నోటీసులు పంపియున్నాము. సదరు నోటీసులను పంపినప్పటికీ ఖాతరు చేయనందున వారి బకాయిలను రాబట్టుకొనుటకు, బ్యాంకు నిబంధనలు అనుసరించి తేది 18–10–2025 అనగా శనివారం మధ్యాహ్నం 3–00 గం.లకు బ్యాంకు ఆవరణలో బహిరంగ వేలం వేయుటకు నిర్ణయించడమైనది.

షరతులు : 1) నోటీసులు చేరనిచో ఇదే నోటీసుగా భావించవలెను. 2) ఎటువంటి కారణము తెలుపకనే వేలం వేయుటకు, నిలుపుదల చేయుటకు పూర్తిగా / పాక్షికంగా రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వ హక్కులు కలవు. 3) ఈ ప్రకటన ఖర్చు అప్పుదారు భరించవలెను. 4) వేలంలో పాల్గొనువారు తప్పనిసరిగా రూ.10,000/– ధరావత్తు సొమ్ము చెల్లించవలెను. వేలం పాడిన వెంటనే పూర్తిగా సొమ్ము చెల్లించి నగలు స్వాధీనం చేసుకోవలెను. లేనిచో ధరావత్తు సొమ్ము కోల్పోదురు.

అకౌంట్ నెంబరు	పేరు/చిరునామా	బరువు గ్రా.లలో
43533492441	సోమ చంద్రశేఖరరావు, తండ్రి గంగాధరరావు డి.నెం.20–700–13, విశ్వబ్రాహ్మణ కాలనీ, చిలకలపూడి, మచిలీపట్నం – 521002.	24.4

తేది: 14–10–2025
ప్రదేశం మచిలీపట్నం–00874

సం/– అధీకృత అధికారి
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **చంద్ర చిన్న నరసింహారావు** తండ్రి: **చంద్ర నాగేశ్వరరావు, వయస్సు** :34సం||లు, **నివాసం** : వెల్లంకి గ్రామం, వీరులపాడు మండలం, యన్.టి.ఆర్.జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : యన్.టి.ఆర్. జిల్లా, కంచికచర్ల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా వీరులపాడు మండలం, వెల్లంకి గ్రామపంచాయితీ ఏరియాలోని వెల్లంకి గ్రామం తాలూకు గ్రామ ఆర్.యస్.నెం. 144/1రు దాఖలా య.1–38 శెంట్లు మింజుమలే పై పార్టీషన్ దస్తావేజు రీత్యా నా వాటాకు రాబడిన ఎ–షెడ్యూలు దాఖలా 2వ అయిటం ఆస్థి య.0.06 శెంట్లులో తూర్పువైపు చ||గ|| 146లు స్థిరాస్థి, ,డాక్యుమెంట్ నెం. **6484/2023** ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : యర్రంరెడ్డి వెంకటేశ్వరరావు తండ్రి : పిచ్చయ్య గారి ఆస్థి (64 అడుగులు), **దక్షిణం** : వెల్లంకి జుజ్జూరు రోడ్డు, (20 అ|| 6 అంగుళాలు)**పడమర** : తల్లపురెడ్డి శ్రీనివాస రెడ్డికి నేను లోగడ దఖలు పరిచిన స్థలం (63 అడుగులు, 3 అగుళాలు) **ఉత్తరము** : ఓర్సు వీరబాబు గారి ఆస్థి (20 అడుగులు, 6 అంగుళాలు)

రాయపూడి శ్రీనివాసరావు
అడ్వకేట్ & నోటరీ, జగ్గయ్యపేట,యన్.టి.ఆర్.జిల్లా

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం అర్బన్, లతా హాస్పిటల్, ఎమ్.వి.వి. రాయల్ ప్యాలెస్, ప్లాటు నెం. 805 రు కాపురస్తులు: వన్నెకూటి సుధావేణి, నా భర్త గారు అయిన (లేటు) వన్నెకూటి రామారావు గారి పేరున కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామ తాలూకు **పారీఖత్తు దస్తావేజు** నెం. **1204/2019** రు య. **0-98**ట్లు మరియు **క్రయ దస్తావేజు** నెం. **1033/1990** రు య. **1-50**ట్లు రెండు దస్తావేజుల ఆస్థులను కిలతలు కొలిపించే ప్రక్రియ నిమిత్తం ఒరిజినల్ దస్తావేజులను తీసుకొని వీరవల్లి రామాలయం దగ్గర నుండి పొలమునకు వెళ్ళు మార్గమధ్యములో కారులో వెళ్ళి ఫోటోస్టాట్ షాపునకు వెళ్ళి ఫోటోస్టాట్ తీయించుకొనుటకు సదరు రెండు దస్తావేజులు చూడగా సదరు దస్తావేజులు కనబడలేదు. మిస్ అయినవి. ఎంత వెతికినా దొరకలేదు. కావున ఈ ప్రకటన చూసిన వారికి ఎవరికయినా దొరికినచో నా సెల్ నెంబరుకు తెలియజేయగలరు.

నా సెల్ సెంబర్: 97051 54121

ప్రకటన
మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్), గుడివాడ

E.P. No. 37/2024 in O.S. No. 90/2021

Between :
పెన్నేరు విశ్వనాధరావు, తండ్రి : సత్యనారాయణమూర్తి, హిందువు, వయస్సు 49 సం॥లు, వ్యవసాయం, గుడివాడ .... DHR

అండ్

1) కంచనపల్లి ఉన్నేశ్వరరావు @ కుమారి భర్త: లేటు వెంకటేశ్వరరావు, హిందువు, వయస్సు 58, గృహిణి, అంకమ్మతల్లి గుడి వద్ద, బేతవోలు గుడివాడ.
2) కంచనపల్లి హనుమాన్ ప్రసాద్ తండ్రి : లేట్ వెంకటేశ్వరరావు, హిందువు, వయస్సు : 38, ఆటో డ్రైవర్, అంకమ్మతల్లి గుడి వద్ద, బేతవోలు గుడివాడ.
3) కంచనపల్లి కుటుంబ దుర్గారావు, తండ్రి : పూర్ణచంద్రరావు, హిందువు, వయస్సు 56, ప్రైవేట్ ఉద్యోగం, అంకమ్మతల్లి గుడి వద్ద, బేతవోలు గుడివాడ.
4) కంచనపల్లి వెంకట దుర్గా ప్రసన్న, భర్త : కుటుంబ దుర్గారావు, హిందువు, వయస్సు 49 సం॥లు, గృహిణి, అంకమ్మతల్లి గుడి వద్ద, బేతవోలు, గుడివాడ. .... JDRs

పై నెంబరు ఇ.పి.లో జెడిఆర్ నెంబరు 1,2,3,4 వారలకు నోటీసు పేపరు ప్రకటన ద్వారా నోటీసు సప్లయ్ చేయుటకు శ్రీ కోర్టువారు ఇ.పి.ని ది. 31–10–2025వ తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు తేదీన జెడిఆర్ 1 టు 4 వారలు స్వయంగా గానీ, వారి అడ్వకేటుగారి ద్వారా గానీ పై తేదీన ఉదయం 10–30 గం.లకు పై కోర్టులో హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల ఇ.పి. జెడిఆర్ నెం.1 టు 4 వారల పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

కె.వి.రామకృష్ణారెడ్డి,
అడ్వకేట్, గుడివాడ.
గుడివాడ,
ది.11–10–2025 సెల్ : **9490881180**

మహారాజశ్రీ గుడివాడ 11వ అదనపు జిల్లా కోర్టు కృష్ణాజిల్లా, గుడివాడ
I.A. No. 1658/2024 in I.A. No. 1284/2018 in A.S. No. 130/2010

Between :
1) ఉప్పలపాటి వీరభద్రరావు, (డైడ్)
2) కాప లక్ష్మికాంతమ్మ మరియు 3 గురు .... Petitioners/ Appellants

And

1) అడుసుమిల్లి వెంకట కృష్ణారావు (డైడ్)
2) అడుసుమిల్లి జనార్ధనరావు (డైడ్)
3) అడుసుమిల్లి శాంతకుమారి (డైడ్)
4) ఉప్పలపాటి వెంకట కుటుంబ ప్రసాద్ అండ్ అదర్స్

రెస్పాండెంట్ నెం.11 : శాకమూరి రాధిక, తండ్రి : రాజగోపాల నాయుడు, హిందువు, వయస్సు 45, ఫ్లాట్ నెం.303, రుషివాటిక ఓల్డ్‌ఏజ్ హోం, Rawfine Real Estate Venture, Bhargavi Nagar, Chinna Avutapalli గన్నవరం మండలం.

రెస్పాండెంట్ నెం.12 : శాకమూరి కళ్యాణ్, తండ్రి : రాజగోపాల నాయుడు, హిందువు, వయస్సు 42, ఫ్లాట్ నెం.303, రుషివాటిక ఓల్డ్‌ఏజ్ హోం, Rawfine Real Estate Venture, Bhargavi Nagar, Chinna Avutapalli గన్నవరం మండలం.

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ నెం. 11, 12 వారలకు నోటీసు పేపరు ప్రకటన ద్వారా సర్వ్ చేయుటకు పై నెంబరు పిటీషన్‌ను శ్రీ కోర్టువారు ది. 06–11–2025 తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు తేదీన రెస్పాండెంట్ నెం. 11, 12 స్వయంగా గానీ, వారి అడ్వకేటుగారి ద్వారా గానీ పై తేదీన ఉదయం 10–30 గం.లకు పై కోర్టులో హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల పిటీషన్‌ను రెస్పాండెంట్ నెం. 11, 12 వారల పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

కె.వి.రామకృష్ణారెడ్డి,
అడ్వకేట్, గుడివాడ.
గుడివాడ,
ది.11–10–2025 సెల్ : **9490881180**

మహారాజశ్రీ గుడివాడ 11వ అదనపు జిల్లా కోర్టు కృష్ణాజిల్లా, గుడివాడ
I.A. No. 1429/2024 in I.A. No. 341/2022 in A.S. No. 32/2015

Between :
1) ఉప్పలపాటి వీరభద్రరావు, (డైడ్)
2) కాప లక్ష్మికాంతమ్మ మరియు 3 గురు

And

1) అడుసుమిల్లి వెంకట కృష్ణారావు (డైడ్)
2) అడుసుమిల్లి జనార్ధనరావు (డైడ్)
3) అడుసుమిల్లి శాంతకుమారి (డైడ్)
4) అడుసుమిల్లి పర్వత వర్ధనమ్మ అండ్ 2 అదర్స్

రెస్పాండెంట్ నెం.9 : శాకమూరి రాధిక, తండ్రి : రాజగోపాల నాయుడు, హిందువు, వయస్సు 45, ఫ్లాట్ నెం.303, రుషివాటిక ఓల్డ్‌ఏజ్ హోం, Rawfine Real Estate Venture, Bhargavi Nagar, Chinna Avutapalli గన్నవరం మండలం.

రెస్పాండెంట్ నెం.10 : శాకమూరి కళ్యాణ్, తండ్రి : రాజగోపాల నాయుడు, హిందువు, వయస్సు 42, ఫ్లాట్ నెం.303, రుషివాటిక ఓల్డ్‌ఏజ్ హోం, Rawfine Real Estate Venture, Bhargavi Nagar, Chinna Avutapalli గన్నవరం మండలం.

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ నెం. 9, 10 వారలకు నోటీసు పేపరు ప్రకటన ద్వారా సర్వ్ చేయుటకు పై నెంబరు పిటీషన్‌ను శ్రీ కోర్టువారు ది. 06–11–2025 తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు తేదీన రెస్పాండెంట్ నెం. 9, 10 వారలు స్వయంగా గానీ, వారి అడ్వకేటుగారి ద్వారా గానీ పై తేదీన ఉదయం 10–30 గం.లకు పై కోర్టులో హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల పిటీషన్‌ను రెస్పాండెంట్ నెం. 9, 10 వారల పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

కె.వి.రామకృష్ణారెడ్డి,
అడ్వకేట్, గుడివాడ.
గుడివాడ,
ది.11–10–2025 సెల్ : **9490881180**

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండలంలో గహాలు మంజూరైన లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించి సత్వరమే ఇల్లు పూర్తి చేసుకునేలా చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన ఘంటసాల లో నిర్మాణంలో ఉన్న గహాలను పరిశీలించారు. తొలుత ఘంటసాల మండలంలో ఘంటసాల, తదుపరి గోటకం, ఘంటసాల గూడెం ఎస్సీ కాలనీలో కలెక్టర్ పర్యటించి గహ నిర్మాణ పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ సురేంద్ర ఘంటసాల లో 257 ఇల్లు మంజూరు కాగా అందులో 117 ఇల్లు పూర్తయ్యాయని, మిగిలిన 140 వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని కలెక్టర్కు వివరించారు. అక్కడ గృహాల లబ్ధిదారులు మాట్లాడుతూ లేఔట్ లో రహదారులు గాని మురికి కాలువలు గాని మంచినీటి కుళాయిలు గాని లేవని వర్షం వచ్చినప్పుడు నీరు నిలిచి చాలా ఇబ్బంది పడుతున్నామాని ఆవేదన వ్యక్తం చేసారు. వసతులు కల్పించాలని విన్నవించారు. పల్లం ఎక్కువగా ఉండడంతో మెరక చేయడానికి, పునాదికి ఎక్కువగా ఖర్చు అవుతుందని పలువురు వాపోయారు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందిస్తూ జలజీవన్ మిషన్ ద్వారా మంచినీరు సరఫరా అయ్యేలా చూస్తామన్నారు. మిగిలిన



ఘంటసాలలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

సమస్యలను కూడా పరిష్కరించాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు, ఘంటసాల తహసిల్దారు విజయప్రసాద్, ఎంపీడీవో సుబ్బారావు, ఈఈ బుచ్చిబాబు, డిఈ చిన్నబాబు, ఏఈ సురేంద్ర, ఇంజనీరింగ్ సహాయకులు తేజస్వీ, స్నేహ, సతీష్ తదితర అధికారులు పాల్గొన్నారు. **పామర్రు:** ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గృహ నిర్మాణ సంస్థ అధికారులను ఆదేశించారు. మండల పరిధి జుఝువరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గృహాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ ఏఈ.పవన్ కళ్యాణ్ జిల్లా కలెక్టర్కు వివరిస్తూ మొత్తం 66 ఇళ్లు మంజూరయ్యాయని, అందులో 56 ఇళ్ళు నిర్మాణం చేపట్టగా 33 పూర్తయ్యాయన్నారు. మిగిలినవి వివిధ దశలో పురోగతిలో ఉన్నాయన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నిర్మాణానికి కావలసిన స్టీలు, సిమెంటు, ఇసుక వంటి సౌకర్యాలను లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందించాలని, త్వరితగతిన ఇల్లు పూర్తయ్యేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు తహసిల్దారు జి.రవికాంత్, ఎంపీడీవో కె.జ్యోతి, ఇంజనీరింగ్ సహాయకులు భవాని, సర్వేయర్ లక్ష్మీ దుర్గ తదితర అధికారులు పాల్గొన్నారు. **కంకిపాడు:** ప్రభుత్వ గృహ సముదాయాలలో లబ్ధిదారులకు కావలసిన మెరుగైన వసతులు కల్పించుటకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం పెనమలూరు మండలం వణుకూరు, పెనమలూరు గ్రామాల్లో గహ నిర్మాణ లేఔట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తొలుత వణుకూరు గ్రామంలోని గృహాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ డిఈ శివప్రసాదరావు, తహసిల్దారు గోపాలకృష్ణ, ఎంపీడీవో ప్రణవి, ఏఈ జిలాని, విద్యుత్ ఏఈ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మద్యం లేదు

ఎక్సైజ్ సిఐ గిరిజ

ప్రజాశక్తి-అవనిగడ్డ:

అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన తుంగల సుధాకర్‌కు కల్తీ మద్యం తయారీదారుడు అద్దేపల్లి జనార్దన్‌రావుతో వ్యాపార సంబంధాలు ఉన్న నేపథ్యంలో నియోజకవర్గంలో కూడా కల్తీ మద్యం చలామణి అయినట్లు వస్తున్న ఊహాగానాల్లో వాస్తవం లేదని ఎక్సైజ్ సీఐ గిరిజ స్పష్టం చేశారు. మంగళవారం అవనిగడ్డ ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తుంగల సుధాకర్ అద్దేపల్లి జనార్దన్ రావు తో కలిసి హైదరాబాదులో ఈ7 బార్ నిర్వహించారని, అవనిగడ్డలో సుధాకర్ ఏ ఒక్క వైన్ షాపులో గాని బారులో గాని లైసెన్స్‌దారుడు కాదని స్పష్టం చేశారు. ఈలచెట్లతిప్ప గ్రామంలో పట్టుబడిన మద్యం డ్యూటీ పెయిడ్ మద్యమేనని రేపల్లె నుంచి ఆ గ్రామానికి వెళ్లగా ఎక్సైజ్ సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారని తెలిపారు.

అన్నదానం

ప్రజాశక్తి-పామర్రు: సమాజంలో వ్యక్తుల మధ్య సమతా భావం పెంపొందించటమే లక్ష్యంగా బోధి సత్వ ఫౌండేషన్ కృషి చేస్తోందని ఆ సంస్థ అధ్యక్షుడు ఇంతేటి వెంకట్ అన్నారు. అంబేద్కర్ అసమానతలకు వ్యతిరేకంగా బౌద్ధ మతం స్వీకరించిన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పామర్రు లోని శ్రీ వాసవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ఇంతేటి టానియా చౌదరి, సరియా, పిల్లి గంగాధర్, గారపాటి భాను, రామారావు, ప్రసాద్, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎజిఅండ్ఎస్‌జి కళాశాలలో 2కె25 ఫెస్ట్

ప్రజాశక్తి-ఉయ్యూరు: అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య, చెరకు రైతుల సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో స్వర్ణోత్సవం సందర్భంగా మంగళవారం అర్వుతి-2కె25 కంప్యూటర్ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు కంప్యూటర్లు 'డిజిటల్ విప్లవం' అంతర్భాగంగా ఉన్నాయన్నారు. వృత్తిపరమైన ఉత్పాదకతను పెంచడం మానవ జ్ఞానసామర్థ్యం అని తెలిపారు. రిటైర్డ్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎన్.శివప్రసాద్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ప్రపంచంలోని అనేక సమస్యలకు పరిష్కారాలను అందిస్తూ, ఆర్థిక వృద్ధిని వేగవంతం చేస్తోందన్నారు. అయితే ఇది ఉద్యోగాలపై చూపించే ప్రభావం, నైతికత వంటి అంశాలలో కొన్ని సవాళ్లను కూడా కలిగి ఉందన్నారు. ఈ ఫెస్ట్‌కు సుమారుగా 15 కళాశాలల నుంచి 200 మంది విద్యార్థులు



మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

పాల్గొన్నారని కంప్యూటర్ శాఖాధిపతి సిహెచ్.అనిల్ కుమార్ తెలిపారు. కళాశాల కన్వీనర్ తాతినేని శ్రీహరిరావు గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.కృష్ణమోహన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివనాథ్, ప్రత్యేక అధికారి కె.సత్యనారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్, ప్రిన్సిపాల్ జె.బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

లారీ ఢీకొనడంతో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన అరిచేపల్లి గ్రామం హైవేపై సోమవారం రాత్రి జరిగింది. మృతుడు మచిలీపట్నం మూడు స్తంభాలకు చెందిన తోట యశ్వంత్ (20)గా పోలీసులు గుర్తించారు. యశ్వంత్ వెండి పనులు చేస్తుంటాడు. సోమవారం రాత్రి స్నేహితులతో కలిసి బైక్‌పై ఇంటికి లారీ ఢీకొనడంతో యశ్వంత్‌కు గాయాలయ్యాయి. విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. రూరల్ ఎస్ఐ నాగరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేర్ని నాని వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని పలువురు టిడిపి నాయకులు హెచ్చరించారు. మంగళవారం నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ దిలీప్ కుమార్, పార్టీ నగర అధ్యక్షులు లోగిశెట్టి వెంకట స్వామి, పార్టీ నగర మాజీ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల కాంతారావు (వెంకన్న) మాట్లాడారు. మంత్రి కొల్లు రవీంద్రపై పేర్ని నాని చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. ములకలచెరువులో వైసీపీ తెర వెనుక ఉండి నిర్వహిస్తున్న కల్తీ మద్యం డంప్ పై ఎక్సైజ్ అధికారులతో దాడులు చేయించి రోజుల వ్యవధిలోనే దాని వెనుక ఉన్న వైసీపీ కుట్రదారులను ప్రజలకు తెలిసేలా చేసిన వ్యక్తి కొల్లు రవీంద్ర అన్నారు. పక్కా పథకం ప్రకారమే కల్తీ మద్యాన్ని తయారు చేయించి దాన్ని కూటమి ప్రభుత్వంపై రుద్దే పేర్ని నాని కుట్ర రాజకీయాలను కొల్లు రవీంద్ర తిప్పి కొట్టారన్నారు. కుట్రపూరిత రాజకీయాలు, కక్ష సాధింపు చర్యలకు పేర్ని నాని కేరాఫ్ అడ్రస్ అయితే నిత్యం బందరు అభివద్ధి కోసం శ్రమించే శ్రామికుడు కొల్లు రవీంద్ర అన్నారు.

సంభాషణా నైపుణ్యంపై అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: విద్యార్హత ఉద్యోగంలో ప్రవేశానికి మాత్రమే ఉపయోగపడుతుందని, సంభాషణా నైపుణ్యం - భావవ్యక్తీకరణలో రాణించడం ద్వారానే భవిష్యత్ ఉంటుందనీ కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. కృష్ణా యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో 'సంభాషణా నైపుణ్యాలు - విజయానికి ద్వారం' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూనివర్సిటీలో త్వరలో ప్రాంగణ ఎంపికలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులను ప్రాంగణ ఎంపికలకు సన్నద్ధం చేయుటకు త్వరలో పెద్దఎత్తున ఆయా రంగాలలో విశిష్ట వ్యక్తులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. విశ్రాంత ఐఎఎస్ అధికారి డా.జి.కొండలరావు మాట్లాడుతూ నేటి పోటీ యుగంలో సంభాషణా నైపుణ్యాలు వ్యక్తిగత, వత్తి జీవితంలో విజయానికి అత్యంత కీలకమని తెలిపారు. మాటల ద్వారా మన ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచగలిగే సామర్థ్యం ప్రతి విద్యార్థికి అవసరమని అన్నారు. విద్యార్థులకు ఫార్మసీ రంగంలో గల విస్తృత అవకాశాల గురించి తెలుపుతూ, ఆరోగ్య రంగంలో ఫార్మసిస్ట్ పాత్రను వివరించారు. ఐయోడిన్ డిసార్డర్ డెఫిషన్సీ గురించి, మలేరియా వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాంబాబు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బంది సమ్మెలో పాల్గొనండి

యుఇఇయు, యుఇడిడబ్ల్యుయు పిలుపు

విజయవాడ : విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి బుధవారం నుండి జరిగే నిరవధిక సమ్మెలో ఉమ్మడి కృష్ణాజిల్లాలోని విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, జెఎల్ఎం గ్రేడ్ -2 ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (యుఇఇయు), యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (యుఇడిడబ్ల్యుయు) విజయవాడ సర్కిల్ రీజనల్ కమిటీ పిలుపునిచ్చింది. తద్వారా ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని కోరింది.



నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ ఉద్యోగుల నూతన కార్యవర్గ ఎన్నికలు మంగళవారం స్థానిక రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ భవనంలో మంగళవారం నిర్వహించారు. అసోసియేషన్ డివిజన్ యూనిట్ ఎన్నికల అధికారి ఎం.హరినాథ్ వ్యవహరించారు. నూతన అధ్యక్షుడిగా మైనంపూడి యాకూబ్, గౌరవ అధ్యక్షుడిగా బి.కనకదుర్గ, ఉపాధ్యక్షులుగా కె.అనిల్‌కుమార్, శశికుమార్, పి.కల్పన ఎన్నికయ్యారు. కార్యదర్శిగా కె.శివప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా సాయి, చి.చంద్రశేఖర్, జి. మందులు, కోశాధికారిగా బి. శివ శంకర్ బాధ్యతలు స్వీకరించారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కె.విశ్వనాథ్, కె.శ్రీనివాస్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

ప్రజాశక్తి ఉద్యోగి శౌరికి మాతృవియోగం

ప్రజాశక్తి - గన్నవరం (ఉంగుటూరు) : ప్రజాశక్తి ఉద్యోగి పల్లి శౌరి మాతృమూర్తి నాగేంద్రమ్మ (85) మంగళవారం వయోభారంతో మరణించారు. కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాదలోని స్వగృహంలో ఆమె మృతిచెందారు. నాగేంద్రమ్మ మృతదేహాన్ని ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఓలేటి శ్రీనివాస్, సిబ్బంది ఎం.రామారావు, కుమార్, సురేష్, సిపిఎం గన్నవరం మండల నాయకులు కైలే ఏసుదాసు తదితరులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగేంద్రమ్మకు నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు శౌరి ప్రజాశక్తి ఉద్యోగిగా ఉన్నారు. ఆమె కుటుంబ సభ్యులంతా సిపిఎం అభిమానులుగా ఉన్నారు. నాగేంద్రమ్మ మృతికి ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్, చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు సంతాపం తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.





కరాటేలో ఎఎన్ఎం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పామర్రు: ఈ నెల 12న చెన్నైలో జరిగిన ఆలిండియా మావాటే-కా-సితోరియో ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ అండర్-12 పోటీలలో పామర్రు ఏఎన్ఎం స్కూలుకు చెందిన విద్యార్థులైన డి భువన శ్రీజ, డి ఝాన్సీ లక్ష్మీలకు ద్వితీయ స్థానంలో వెండి పతకం, ప్రశంసాపత్రం సాధించారు. గోడ శ్రీ ప్రియ, మణికంఠ వి.హర్షిత, కె.మురారిలు తృతీయ స్థానంలో విజేతలై కాంస్య పతకం, ప్రశంసా పత్రం దక్కించుకున్నారు. విజేతలైన విద్యార్థినీ విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన వీవీఎస్ రామకృష్ణను కళాశాల ప్రిన్సిపల్ ఏ.పూర్ణచంద్రారెడ్డి అధ్యాపక సిబ్బంది అభినందించారు.

దారి దోపిడీ కేసులో ఐదేళ్లు జైలు

ప్రజాశక్తి-పామర్రు: దారి దోపిడీ ప్రయత్నంలో వ్యక్తి మృతికి కారణమైన కేసులో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన నిందితునికి గుడివాడ న్యాయస్థానం జైలు శిక్ష విధించినట్లు పామర్రు సిఐ వి.సుభాకర్ తెలిపారు. 2024 మార్చి 15వ తేదీ రాత్రి 7.30 సమయంలో మురారి నవీన్ కృష్ణ తన తండ్రి దామోదరావుని మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని ఉండ్రపూడి రామాలయంలో భజన చేసుకుని వస్తున్నారు. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సింగరాయ్ సుండి అనే వ్యక్తి వారు వచ్చే మార్గమధ్యలో వచ్చేవారిని ఆపి డబ్బులు లాక్కొని పోవాలనే ఉద్దేశ్యంతో తనవద్ద ఉన్న కర్రతో దామోదరావుని నుదుటి మీద కొట్టగా అతను అక్కడికక్కడే పడిపోయాడు. గాయాలతో ఉన్న దామోదరావుని పామర్రు హాస్పిటల్కి తీసుకొని తరలిస్తుండగా దారిలో చనిపోయాడు. అతని కుమారుడు నవీన్ కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై పీవీ.ప్రవీణ్ కుమార్ రెడ్డి కేసు నమోదు చేశారు. పామర్రు సీఐ వి.శుభాకర్ కేసు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. న్యాయస్థానం నిందితునికి ఐదు సంవత్సరాల కఠిన రరాగార శిక్ష విధించింది.



శుభ్రతా కార్మికులతో 'కేరింగ్ కమ్యూనిటీ మీటింగ్'

విజయవాడ: స్థానిక బస్టాండ్‌లో విధులు నిర్వహిస్తున్న క్లీనింగ్ వర్కర్ల (శుభ్రతా కార్మికులకు) కోసం డాన్ బాస్కో నవజీవన్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం 'కేరింగ్ కమ్యూనిటీ మీటింగ్' నిర్వహించారు. క్లీనింగ్ సూపర్‌వైజర్ బాజీ పర్యవేక్షణలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాజీ మాట్లాడుతూ.. నవజీవన్ బాల భవన్ సంస్థ గత 36 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం ఇలాంటి అనేక మంచి కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. అనంతరం ప్రోగ్రాం మేనేజర్ ఎండి వసంతకుమారి మాట్లాడుతూ.. సమాజంలోని నిరుపేదలకు మానసిక, ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. "పిల్లలకు ఎటువంటి సమస్యలున్నా... పెజ్జెనిపేటలోని నవజీవన్ బాలభవన్ సంస్థకు చెందిన 'తోడు మానసిక వికాస కేంద్రం'లో కౌన్సిలింగ్ సెంటర్‌కు తీసుకురావాలని, ఈ సంటర్‌లో సైకాలజిస్ట్, సైకియాట్రిస్ట్ అందుబాటులో ఉంటారని తెలిపారు. పేద ప్రజలందరూ ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో క్లీనింగ్ వర్కర్స్‌తోపాటు సంస్థ సభ్యులు, పాల్గొన్నారు.

రాష్ట్రానికి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్

- ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ భారీ పెట్టుబడులను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ ప్రసించారు.



మంగళవారం విశాఖలో జరిగిన కార్యక్రమంలో విశాఖ వేదికగా గూగుల్ లక్షా యాభై మూడు వేల కోట్ల రూపాయలు పెట్టుబడులతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు రావడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో ఆయనను డూండీ రాకేష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ఎపిని అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు తీసుకురావాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేసినట్లు సందర్భంగా ఆయన తెలియజేశారు.

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను అడ్డుకుంటాం : వెలంపల్లి

ప్రజాశక్తి -:విజయవాడ సిటీ : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక బ్రాహ్మణ వీధిలోని విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయంలో మంగళవారం వైసిపి పశ్చిమ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. అనంతరం పార్టీ నాయకుల నుంచి సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించవలసిందిగా పిలుపునిచ్చారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో అందరు భాగస్వామ్యమై జయప్రదం చేయాలని కోరారు. ప్రయివేటు వ్యక్తుల లాభాపేక్ష కోసం మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేస్తున్నారన్నారు. కోట్ల రూపాయలలో మెడికల్ సీట్లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత మెడికల్ కాలేజ్‌ల పిపిపి విధానాన్ని రద్దు చేస్తామని తెలిపారు.

వసతి గృహ విద్యార్థులు.. మన కంటిపాపలు

- కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పేద కుటుంబాల తల్లిదండ్రులు ఎక్కడెక్కడి నుంచో ఎన్నో ఆశలతో తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని వసతిగృహాలకు పంపుతారని.. ఈ చిన్నారులను మన సొంత పిల్లలకంటే బాగా చూసుకోవాలని.. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతంగా ఎదిగేలా చేయిపట్టి నడిపించాలని జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ వసతిగృహ సంక్షేమ అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ లక్ష్మీశ గుణదలలోని ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులతో కలిసి అల్పాహారం చేశారు. విద్యార్థులతో ముచ్చటించి ఏర్పాట్లతోపాటు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. మొత్తం 165 మంది ఉన్న హాస్టల్‌లో తాగునీటి సరఫరా పాయింట్ వద్ద నీటిని పరీక్షించి చూశారు. గదులతో పాటు ప్రాంగణంలో పారిశుద్ధ్యం తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా



కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వసతి గహాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటోందని.. ఇందుకు సంబంధించి ఒక్కో వసతి గృహానికీ ఒక జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. పిల్లల ఆరోగ్యభద్రతకు భరోసా కల్పిస్తూ సేవలందించేందుకు వైద్య బృందాలు కూడా పని చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వసతి గృహాల్లో చదువుకొని స్థిరపడిన వారితో మోటివేషన్ తరగతులు నిర్వహించాలని, కెరీర్ గైడెన్స్‌పైనా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

క్రీడాకారులకు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కరాటేలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన జగ్గయ్యపేటకు చెందిన క్రీడాకారులను మంగళవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అభినందించారు. చెన్నైలోని ఎస్ఐవిఈటి కాలేజీలో అక్టోబర్ 5న జరిగిన వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఈవెంట్‌లో జగ్గయ్యపేటకు చెందిన కరాటే గురువు మాస్టర్ ఫైజ్ మీరా షరీఫ్, ఆయన కుమారుడు మొహమ్మద్ అల్లాహ్ షరీఫ్, విద్యార్థి అబ్దుల్ చంద్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన జట్టులో భాగమయ్యారు. నిరంతరంగా 30 నిమిషాల పాటు పంచులు, బ్లాకులు, కిక్స్ చేసి రికార్డు సృష్టించారు. రికార్డు సాధించిన క్రీడా కారులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "మన ప్రాంతానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.

విక్రయాల్లో శామ్‌సంగ్ రికార్డు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, నవరాత్రి ఉత్సవాల్లో రికార్డు స్థాయి విక్రయాలు జరిగాయని సంస్థ ప్రతినిధి ఎం.ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. సానుకూల వినియోగదారుల సెంటిమెంట్లు, ఆకర్షణీయమైన పండుగ డీల్స్, టెలివిజన్‌లు, ఎయిర్ కండిషనర్‌లపై జిఎస్‌టి రేట్ల తగ్గింపు కారణంగా పండుగ అమ్మకాలకు బలమైన ప్రారంభాన్ని పొందినట్లు తెలిపారు. శామ్‌సంగ్ తన గెలాక్సీ ఏఐ-ఆధారిత జెడ్ ఫోల్డ్7 ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్, గెలాక్సీ ఎస్25 సిరీస్, గెలాక్సీ ఎస్24 సిరీస్ పోర్ట్‌ఫోలియో నేతృత్వంలో, నవరాత్రి, దసరా పండుగ కాలంలో తన ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌ల అమ్మకాలు రికార్డు స్థాయికి చేరుకున్నాయని తెలిపారు. టెలివిజన్‌లు, ఎయిర్ కండిషనర్‌ల అమ్మకాల్లోనూ రికార్డు వృద్ధి నమోదయినట్లు తెలిపారు..

కల్తీ మద్యం కేసును తప్పుదోవ పట్టించేందుకు కుట్ర

- వైసిపి నేతలు వెలంపల్లి, మల్లాది

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కల్తీ మద్యం కేసును తప్పుదోవ పట్టించే క్రమంలో కూటమి ప్రభుత్వం బిసి నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌పై దుష్ప్రచారానికి తెరతీసిందని మాజీ మంత్రి, వైసిపి విజయవాడ పశ్చిమ ఇన్చార్జి వెలంపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. నకిలీ మద్యం దందా వ్యవహారమంతా వైసిపి నేత, మాజీ మంత్రి జోగి రమేష్ డైరెక్షన్‌లోనే జరిగిందంటూ కల్తీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు అదేపల్లి జనార్ధన్‌రావు పేర్కొన్న ఓ వీడియో మీడియాలో హల్చల్ అవుతున్న నేపథ్యంలో వెలంపల్లి శ్రీనివాసరావు, సెంట్రల్ వైసిపి ఇంచార్జ్ మల్లాది విష్ణు.. ఇబ్రహీంపట్నంలోని జోగి రమేష్ నివాసంలో మంగళవారం ఆయన్ని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు మీడియాతో మాట్లాడారు. కుట్ర పూరితంగా కల్తీ మద్యం కేసును జోగి రమేష్‌పై



బనాయించాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. కల్తీ మద్యంలో కూటమి నేతల పాత్ర ఉందని ఆరోపించారు. తంబాళపల్లెలో కూటమి నుంచి ఎంఎల్ఎగా పోటీ చేసిన దాసరపల్లి జయచంద్రారెడ్డి తన అఫిడవిట్‌లో తనకి డిస్టెల్లెరీస్ ఉన్నట్లు పొందుపరిచాడని, అప్పుడు కూటమి నేతలకు కళ్ళు పోయాయా? అని ప్రశ్నించారు. కూటమి నేతలు పొలిటికల్ డైవర్షన్‌లో భాగంగానే వైసిపిపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన సేవలందించాలి : ఎంపి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అందిస్తున్న సేవలు బాగున్నాయని, మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని ఎంపి కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, ఆసుపత్రి అభివృద్ధి సంఘం చైర్మన్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. మంగళవారం జి జి హెచ్ లో జరిగిన 42వ ఆసుపత్రి అభివద్ధి సంఘం సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... సాధారణ పౌరులకు మెరుగైన సేవలందించాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన పేద, నిరక్షరాస్య రోగులతో గౌరవంగా మెలగాలన్నారు. మానవసేవే మాధవ సేవ అని గుర్తించాలన్నారు. పారిశుద్ధ్యం, మంచినీటి సదుపాయాలు మెరుగవ్వాలన్నారు. సైన్ బోర్డులను, డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. అందుతున్న సేవలు, సదుపాయాలపై ప్రజలు అభిప్రాయం (ఫీడ్ బ్యాక్) తెలపడానికి క్యూఆర్ కోడ్ లను ఉపయోగించాలని ఆదేశించారు. సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేసిన ఈ ఎన్ టి విభాగం హెచ్ ఓ డి డాక్టర్ కే.రవి, ప్లాస్టిక్ సర్జరీ హెచ్ ఓ డి డాక్టర్ మోహన్ లను అభినందించారు. 24 లక్షల రూపాయలతో పేథాలజీ విభాగానికి రెండు స్వయం చాలిత కోయాగ్యులో మీటర్ లను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. డయేరియా కేసులు వచ్చిన సమయంలో ఆసుపత్రి వైద్యులు మెరుగైన సేవలందించారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... ప్రైవేటు ఆసుపత్రులు చేయలేని శస్త్ర చికిత్సలను విజయవాడ జిజిహెచ్ వైద్యులు చేయడం అభినందనీయమన్నారు. ఆధునిక పరికరాలను, టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. పేదవాడి కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు.

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-వత్సవాయి

మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారీ ఆలయంలో జరుగు అన్నదానంకు తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు నగరం రామచంద్రపురానికి చెందిన తాళ్లూరి అనిల్ కుమార్, కల్పన దంపతులు వారి కుమార్తెలు భవిష్య, తన్విక పేర్లపై రూ.56,166 విరాళంగా అందజేశారు. ఆలయ సూపరింటెండెంట్ లక్ష్మణ్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు బద్దుల కృష్ణమోహన్, తుంగ శశికపూర్ల సమక్షంలో మంగళవారం విరాళం అందజేశారు.

పని గంటల పెంపును ఉపసంహరించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని కోరారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణ ఆపాలని, పంచాయితీ కార్మికులకు కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు, అంగన్వాడీ, ఆశాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఇఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను విజయవాడలో నిర్మించాలని, ఇఎస్ఐ ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, షాప్, మాల్స్ ఉద్యోగులకు కనీస వేతనాలు పెంచాలని, సిట్ అండ్ వర్క్ చట్టం చేయాలని, షెడ్యూల్ రంగాల్లో కార్మికులకు వేతన సవరణ చేయాలని, వలస కార్మికుల చట్టాన్ని అమలు చేయాలని, పరిశ్రమలు, క్వారీల్లో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, 12వ పిఆర్‌సిని తక్షణం అమలు చేయాలని, ఐఆర్ 30 శాతం ఇవ్వాలని, ఇపిఎస్ 95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలని, ఇబ్రహీంపట్నం ప్రాంతంలో బూడిద కాలుష్యాన్ని, జిల్లాలో సిమెంట్, కెమికల్, ఫార్మా కంపెనీల కాలుష్యాన్ని అరికట్టాలని కోరారు. విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు సిఐటియు మద్దతు ఇస్తోందన్నారు. విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలని, హమాలీ, ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న భోజనం పథకానికి మెనూ ఛార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ స్మృతి వనం కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, పిహెచ్‌సి వైద్యుల సమ్మెను విరమింపచేయాలని, విఓఏల సమస్యలను పరిష్కరించాలని కోరారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్, నాయకులు కె.వాసుదేవన్, ఇర్లా కొండలరావు, ఎస్.పాపయ్య, కె.నారాయణ, ఎన్.బాబ్జి, ఎస్‌కె.బాషా, టి.గోపీకష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సుభాష్

కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట

కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి సుభాష్

ప్రజాశక్తి-అవనిగడ్డ: టిడిపి కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం అవనిగడ్డ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నియోజకవర్గస్థాయి పార్టీ కార్యకర్తల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు సమావేశానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన ఏ ఒక్కరిని పార్టీ మరిచిపోదని, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నారా లోకేష్ పనిచేస్తున్నారని అన్నారు. నియోజకవర్గాన్ని జనసేన పార్టీకి కేటాయించడంతో ఇక్కడ కార్యకర్తలకు ఇన్చార్జి లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందని, ఈ విషయమై అధిష్టానం ఇప్పటికే కసరత్తు ప్రారంభించిందని తెలిపారు. నామినేటెడ్ పదవులు వివిధ సమీకరణల మేరకు అధిష్టానం నిర్ణయం తీసుకుందని, అయితే నియోజకవర్గంలో పదవుల విషయంలో మిగిలిన మండలాలకు తగిన ప్రాధాన్యత రాని విషయాన్ని తాము ఇప్పటికే పార్టీ దృష్టికి తీసుకెళ్లామని రాబోయే నియామకాలలో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో సమ ప్రాధాన్యత లభిస్తుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, మోపిదేవి జడ్పిటిసి మెడ బలిమి మల్లికార్జునరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి భవన నిర్మాణ కార్మికుల వినతి

రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు అవనిగడ్డలో మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె.వి గోపాలరావు ఆధ్వర్యంలో కార్మికులు మంత్రిని కలిసి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన 12 14 మెమోను రద్దు చేయాలని, స్క్రూట్ని కమిటీ ఆమోదం జరిగి నిలుపుదల చేసిన క్లైములు, పెండింగ్ కార్డులు ఇవ్వాలని, నిర్మాణ మెటీరియల్ రేట్లు తగ్గించి, నిర్మాణ కార్మికులకు పనులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఏ నాగేశ్వరరావు, చల్లపల్లి మండల అధ్యక్షులు నెరుసు నాగేశ్వరరావు, కార్యదర్శి బి నరేష్, ఉపాధ్యక్షులు పాగోలు వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండల ఉపాధ్యక్షులు మాదాసు కుమార్, దామెర్ల రమేష్, బండారు పోశయ్య, మోపిదేవి మండల అధ్యక్షులు చిరివెళ్ల రాజశేఖర్, తంబాల డానియల్, కర్ర ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వినతపత్రం చూపుతున్న భవన నిర్మాణ సంఘం నాయకులు



వినతిపత్రం అందజేస్తున్న హరిబాబు, కౌలు రైతులు

'అన్నదాత సుఖీభవ' కౌలురైతులకూ వర్తింపజేయాలి

కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు

ప్రజాశక్తి-కంకిపాడు: కౌలురైతులకూ 'అన్నదాత సుఖీభవ' వర్తింపజేయాలని కోరుతూ తాసిల్దారుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన కౌలు చట్టం తెస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిందని, భూయజమాని సంతకంతో సంబంధం లేకుండా గ్రామ సభల ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామని చెప్పిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటినా ముసాయిదా చట్టాన్ని అసెంబ్లీలో పెట్టి ఇంతవరకు ఆమోదించలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూ యజమానితో సంబంధం లేకుండా గ్రామసభల ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పంట రుణాలు, పెట్టుబడి సహాయం, పంట నష్ట పరిహారం, ఈక్రాప్, పంటల భీమా తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. రాష్ట్రంలో పంటలను ఎక్కువ భాగం కౌలు రైతులే పండిస్తున్నారని, వీరికి సహాయం అందించాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రవి, మరీయదాసు, నాయకులు టి.నరేష్, సిహెచ్ శ్రీహరి, బి దీపిక, బి ప్రియాంక, ఎం ప్రభాకర్‌రావు, ఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి మండల పరిధి గ్రామాల్లో మంగళవారం విద్యుత్ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాసు, ఉయ్యూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. 25 బృందాలుగా ఏర్పడి అదనపు లోడ్ వాడుకొంటున్న 288 సర్వీసులు గుర్తించి రూ.8.74 లక్షలు, విద్యుత్ చౌర్యం 3 సర్వీసులు గుర్తించి రూ:20 వేలు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు.

రోడ్డు నిర్మించాలని సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) గన్నవరం-ఆగిరిపల్లి రోడ్డు నిర్మాణం కోసం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం గొల్లనపల్లిలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు నిర్మాణం ఆలస్యం కావడం వల్ల ఇప్పటివరకు అనేక ప్రమాదాలు జరిగాయని, గొల్లనపల్లి, బి.బి. గూడెం, చిక్కవరం గ్రామాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు, కొలనుపాక శివాచారి, పలగాని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ అవార్డు గ్రహీతలకు సన్మానం



ప్రజాశక్తి చల్లపల్లి: స్వచ్ఛ సుందర చల్లపల్లికి జాతీయ స్థాయి అవార్డు రావాలని అవనిగడ్డ నియోజవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో రాష్ట్ర, జిల్లా స్థాయి స్వచ్ఛ అవార్డు గ్రహీతలకు సోమవారం సాయంత్రం జరిగిన సన్మాన సభలో బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ చల్లపల్లి నుంచి ప్రేరణ, స్ఫూర్తి అందుకుని నియోజకవర్గంలోని పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు తాము కూడా రాష్ట్ర జిల్లా స్థాయి అవార్డులు సాధించాలని పిలుపునిచ్చారు. జిల్లా పంచాయతీ అధికారి జె.అరుణ మాట్లాడుతూ స్వచ్ఛత ప్రతి ఒక్కరి జీవన విధానం కావాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాన్ని తమ కుటుంబంగా భావించి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి స్వచ్ఛ అవార్డు సాధించిన చల్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, పంచాయతీ ఈవో పీవీ మాధవేంద్రరావు, జిల్లాస్థాయిలో ఉత్తమ స్వచ్ఛంద సేవ సంస్థ అవార్డు అందుకున్న మన కోసం మనం ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ - డాక్టర్ పద్మావతి దంపతులు, స్వచ్ఛ ప్రభుత్వ ఆసుపత్రి అవార్డు గ్రహీత చల్లపల్లి కస్తూరిబా మెమోరియల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్ శ్రీనివాసరావు, స్వచ్ఛ పంచాయతీ అవార్డు గ్రహీతలు నాగాయలంక సర్పంచ్ కైతేపల్లి అంకాలు, పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, స్వచ్ఛ అంగన్వాడి అవార్డు గ్రహీత షేక్ ముంతాజ్ బేగం, స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్లు శాంతల జయలక్ష్మి, కోటేశ్వరరావులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధి అధికారి పెనుమూడి సాయిబాబు, యువనాయకులు మండలి వెంకట్రామ్, స్వచ్ఛ ఏపీ కార్పొరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, ఏపీ నాటక అకాడమి డైరెక్టర్ పైడిపాముల స్వప్న, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయరాధిక, ఎంపీడీఓ ఆనందకుమారి పాల్గొన్నారు.



నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ కృష్ణాజిల్లా కలెక్టరేట్ యూనిట్ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం కలెక్టరేట్ సమావేశా హాలులో జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా వి.సుభాష్ చంద్ర, అక్బర్ ఖాన్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా టి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా మీర్జా రిజ్వానుల్లా బెగ్, ఎం.మణి కుమార్,షేక్ వహీదా రెహమాన్, సహాయ కార్యదర్శులుగా ఆర్.కోటేశ్వరరావు, డి.దివ్య శ్రీ లక్ష్మి, నాగ మల్లేశ్వరరావు, కోశాధికారిగా రాజేశ్వరచార్యులు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎస్.రాము, ఎం డి.షాకిరుల్లా ఎన్నికయ్యారు. ఈ కమిటీ మూడు సంవత్సరాలు పాటు కొనసాగనుంది.

జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-గుడివాడ : ఈ నెల 29వ తేదీన జరగబోయే 46వ కృష్ణాజిల్లా రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు కోరారు. మంగళవారం గుడివాడ సుందరయ్య భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు, రైతులు మహాసభల హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివ నాగేంద్ర, నీలం మురళీకృష్ణారెడ్డి, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల: గర్భిణులు ఎక్కువగా ఆకుకూరలను తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ ఉషా అన్నారు. మంగళవారం అయినంపూడి శ్రీరంగపురం అంగన్వాడి సెంటర్‌లో పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే రాయితీలను పొందాలన్నారు.

సమాజం పట్ల బాధ్యతగా ఉండాలి : ఎంపి

ప్రజాశక్తి-అవనిగడ్డ: సమాజం పట్ల అవగాహన, శ్రద్ధ, బాధ్యత ఉన్న వారు మాత్రమే సేవా కార్యక్రమాలు చేయగలరని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. మంగళవారం రామచంద్రాపురంలోని ఓ కన్వెన్షన్‌లో థాట్ వేవ్ కంప్యూటర్స్ అండ్ సొల్యూషన్స్ సంస్థ చైర్మన్ రమేష్ తూము (యూఎస్ఏ) కుమార్తె స్టాక్ ద రూమ్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ తూము హన్సిక (యూఎస్ఏ) ఆధ్వర్యంలో 2500 మంది కళాశాల విద్యార్థినులకు సాధికారక అవగాహన సదస్సు-ఆర్గానిక్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ కొన్ని సంస్థలు రసాయనాల పూతతో తయారు చేసే సానిటరీ ప్యాడ్స్ వినియోగంతో క్యాన్సర్ తరహా ప్రమాదకర వ్యాధుల బారిన మహిళలు పడుతున్న దశలో ఈ సమస్యను గుర్తించి ఆర్గానిక్ ప్యాడ్స్ ఇవ్వడం మంచి నిర్ణయం అన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ అమెరికా, విశాఖపట్నం, హైదరాబాద్, చల్లపల్లిలలో యువతకు ఉపాధి కల్పిస్తున్న తూము రమేష్ తన కుమార్తె హన్సికను సైతం సేవా మార్గంలో నడపటం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో బొండాడ రాఘవేంద్రరావు, సినీనటి గీతా భాస్కర్, డాక్టర్ నల్లపనేని కీర్తి, ఆలివ్ దొర రాజు, మండలి వెంకట్రాం, దుట్టా ఉమామహేశ్వరరావు, దుట్టా శివరాం ప్రసాద్, డాక్టర్ డి ఉమారాణి, యార్లగడ్డ శివప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి బాలశౌరి

జీవన ఎరువులపై అవగాహన

ప్రజాశక్తి-ఘంటసాల: ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల ప్రాంగణంలో కేవీకే సమన్వయ కర్త డా.డి. సుధారాణి అధ్యక్షతన జీవన ఎరువుల అవగాహన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రైతులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. సస్యపోషణ శాస్త్రవేత్త డా. వెంకట లక్ష్మి మాట్లాడుతూ జీవన ఎరువులు వివిధ పంటలలో తక్కువ ఖర్చుతో వరి, మినుము, కూరగాయ మొక్కలకు మరియు ఇతర పంటలకు వినియోగించుకోవచ్చని తద్వారా నేలలో సుక్ష్మజీవుల సంఖ్య పెరుగుతాయి తద్వారా నేలలో ఉన్న పోషకాలు కరిగి మొక్కలకు పోషకాలు అందుతాయన్నారు. డా.కే.రేవతి (సస్య రక్షణ) శాస్త్రవేత్త జీవనియాంత్రణ పద్ధతులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్త డా. రేవతి, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిసిఇబి కార్యదర్శి విజయ్‌కు సన్మానం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం నూతనంగా డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డీసీఈబీ) జిల్లా కార్యదర్శిగా నియమితులైన బాపులపాడు ఎంఈఓ-2 కొమ్మా విజయ్‌కు సన్మానం చేశారు. గుడివాడ ఉప విద్యాశాఖాధికారి కొండా రవికుమార్ పలువురు ఎంఈఓలు విజయ్‌కు దుశ్శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు ఎంఈఓలు ఎం. కమల, సాంబశివరావు, రాంబాల్సింగ్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-ఎ.కొండూరు : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎ.కొండూరు మండలం చీమలపాడు గ్రామస్తులు మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పానెం ఆనందరావు మాట్లాడుతూ ముత్యాలమ్మ గుట్ట మీద గత 20 సంవత్సరాల నుండి నివాసముంటున్న ప్రజలకు ఇప్పటి వరకు రోడ్డు సౌకర్యం గానీ, విద్యుత్ సౌకర్యం గానీ ఏర్పాటు చేయకపోవడం వల్ల రాత్రి పూట ప్రజలు ఇళ్లలో నుండి బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. రైతు భరోసా కేంద్రానికి వెళ్లేందుకు రోడ్డు, విద్యుత్ సౌకర్యం లేదన్నారు. గ్రామంలోని ఎస్‌సి కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి 5 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించలేదని తెలిపారు. చంద్రయ్య పొలంలో గత నలభై సంవత్సరాలుగా ప్రజలు నివాసముంటున్నా రోడ్డు సౌకర్యం లేక వర్షం పడితే మోకాళ్ళ లోతు నీళ్లలో నడవాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టి, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినత పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి గోపికృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సోమా మోహన్ రావు, సిపిఎం పార్టీ ఏడవ వార్డు మెంబర్ మేకల నాగరాజు, కొంగల వెంగయ్య, రామాల కుమారి, మరీదు కళ్యాణి, మాతరపు నాగరాజు, మరీదు గోపాలరావు, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.





ఇంజినీరింగ్ విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాలలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాలీబాల్, షాట్‌పుట్, రన్నింగ్, కబడ్డీ వంటి పోటీ నిర్వహించి విజేతలకు ఎస్ఐ సత్యనారాయణ సమక్షంలో స్పోర్ట్స్ సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో ఎం.కిషోర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ వై.నరసింహారావు, మైభారత్ టీం సభ్యులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ



ప్రజాశక్తి-మైలవరం : అమెరికా ఆధిపత్య ధోరణిని వ్యతిరేకించాలని, ట్రంప్ అడుగులకు మడుగులొత్తే ప్రధాని మోడీ విధానాలపై పోరాడుదామని సిపిఎం కొత్తగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు చిలుకూరి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కొత్తగూడెం గ్రామంలో మంగళవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలను నిరసిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికా వాణిజ్య యుద్ధాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జీవన ఎరువులపై సదస్సు

ప్రజాశక్తి-వత్సవాయి : వివిధ రకాల పంటల్లో జీవన ఎరువులు ముఖ్య అవసరమని గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎంరవి కిషోర్ అన్నారు. మండలంలోని అనిగండ్లపాడు, శివాపురం గ్రామాల సచివాలయాల్లో జీవన ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పంటల్లో జీవన ఎరువులు, వాటి ప్రాముఖ్యత, వివిధ సూక్ష్మ స్థూల పోషకాల స్థిరీకరణ గురించి వివరించారు. సేద్య విభాగపు శాస్త్రవేత్త డాక్టర్. పి.ఎస్.శివ ప్రసాద్ రైతుల వద్దనే ఈ జీవన ఎరువులను ఎలా ఎరువుల ద్వారా పెంపొందించుకొని వాటిని పొలాలకు ఎలా వాడాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్. ఐ.వెంకట్ రెడ్డి వివిధ పంటల్లో శాస్త్రీయంగా ఉన్న పద్ధతులను రైతులు అవలంబించవలసిన యాజమాన్య పద్ధతులను వివరించారు.

కృత్రిమ అవయవాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-మైలవరం : సుదీక్ష ఫౌండేషన్ విజయవాడ వారిచే ఉచిత కాళ్లు, క్యాలిపర్స్ కావలసినవారు దరఖాస్తులు చేసుకోవాలని సుదీక్షఫౌండేషన్ అధ్యక్షురాలు చిగురుపాటి విమల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైలవరం నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మైలవరంలోని మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ మాట్లాడుతూ.. యాక్సిడెంట్, షుగరు, పుట్టుకతో కాళ్లు లేని వారు అర్హులన్నారు. 9666892583 నంబర్‌కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

రహదారికి మరమ్మతులు చేయాలని నిరసన

ప్రజాశక్తి విస్సన్నపేట: విస్సన్నపేట కొత్తపేట మెయిన్ రోడ్డు, డ్రైనేజీకి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం విసన్నపేట మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ.. విస్సన్నపేటలోని కొత్తపేట రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుందని, రోడ్డంతా గుంతలు ఏర్పడ్డాయని, డ్రైనేజీ నీరు రోడ్డుమీద ప్రవహిస్తూ అధ్వానంగా ఉండటంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. పలుమార్లు ఆర్అండ్‌బి, పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాకపోవడంతో నిరసన తెలుపుతున్నామన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం, మండల నాయకులు వినుకొండ రంగా, రాణి, శ్రీనివాసరావు, కరెడ్ల ధనలక్ష్మి, పులిబల్ల ఏడుకొండలు, రాము, శీను, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-వీరులపాడు : ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జయంతి ఎర్రుపాలెం రోడ్డు నిర్మాణానికి మంగళవారం జయంతి గ్రామంలో ఎంపి కేశినేని శివనాథ్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హనుమంతరావు గ్రామంలో వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు భారతరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎంపి శివనాథ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం పరిశ్రమలు పెద్దఎత్తున ఏర్పాటు కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి సత్యనారాయణ బాబు, మండల అభివృద్ధి అధికారి ప్రభావతి, డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

లారీ డ్రైవర్లతో ఎన్‌టిటిపిఎస్ సిఇ చర్చలు విఫలం



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఎన్‌టిటి పిఎస్ బూడిద స్థానిక లారీలకు ఉచితంగా లోడింగ్ చేయాలనే ప్రధాన డిమాండ్‌తో బూడిద లారీల యజమానులు, డ్రైవర్లు గత 40 రోజులుగా ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో మంగళవారం లారీ, టిప్పర్ ఓనర్లు, డ్రైవర్లు వేసిన టెంట్ వద్ద స్థానిక నాయకులతో ఎన్‌టిటిపిఎస్ సిఈ శివ రామాంజనేయులు చర్చలు విఫలమయ్యాయి. సమస్యలు పరిష్కారం దిశగా లేకపోవడంతో ఎన్‌టిటిపిఎస్ యాజమాన్యం, సిఈ తీరుపై లారీ, టిప్పర్ ఓనర్లు, డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బూడిద కాంట్రాక్ట్ రద్దు చేసి స్థానికులకు న్యాయం చేస్తారని ఆశించిన లారీ డ్రైవర్లకు నిరాశే మిగిలింది. ఎన్‌టిటిపిఎస్ యాజమాన్యం స్పష్టమైన సమాధానం ఇవ్వకపోవడంతో తమ కుటుంబాలకు ఆకలి చావులే దిక్కని ఆవేదన వ్యక్తం చేశారు. విటిపిఎస్ అధికారులకు పోలీసులు కొమ్ము కాస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బూడిద లారీ డ్రైవర్లు, ఓనర్లు లారీ కిస్తీలు కట్టలేక, ఇంట్లో గడవక రోడ్డున పడే స్థితిలో ఉన్నామని, లారీ ఓనర్స్ డ్రైవర్స్‌కు న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యం అన్నారు. ఈ కార్యక్రమం లో లారీ ఓనర్స్ అసోసియేషన్, వర్కర్స్, కాలుష్య పోరాట సమితి సభ్యులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు. చీఫ్ ఇంజనీర్ శివ రామాంజనేయులు వివరణ ఇస్తూ కాలుష్య నివారణ సమర్థవంతంగా నిర్వహించడానికి బూడిద నిర్వహణ వ్యవస్థను అనుభవం ఉన్న సంస్థ కు పరిమిత కాలం వరకు ఇవ్వడం జరుగుతుందని, దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని విటిపిఎస్ ప్రభావిత గ్రామాలకు అభివృద్ధిపై ఖర్చు పెట్టడం జరుగుతుందని తెలియజేశారు.

పోలంపల్లి ప్రాజెక్టు పూర్తికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వత్సవాయి : పోలంపల్లి ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయటానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. అమరావతిలో పోలంపల్లి ప్రాజెక్టు, కంచేల వేదాద్రి ఎత్తిపోతల పథకం నిధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి జలవనరుల శాఖ కార్యదర్శి సాయి ప్రసాద్‌తో భేటీ అయ్యారు. పోలంపల్లి ప్రాజెక్టు మరమ్మతులు, కంచేల వేదాద్రి ఎత్తిపోతల పథకం పనులు, నిధులు మంజూరుపై చర్చించి డ్యామ్‌ను పూర్తి చేస్తామని తెలిపారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-వత్సవాయి : బాలింతలు, గర్భిణీలు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని టాటా ట్రస్ట్ కోఆర్డినేటర్ బి. మాధురి అన్నారు. మంగళవారం మండలంలోని కన్నివేడు గ్రామంలో అంగన్వాడి సెంటర్లో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక పదార్థాలు తీసుకోవడం వలన శరీరంలో ప్రతి అవయవానికి శక్తిని ఇస్తుందని అన్నారు. అంతేకాకుండా వారు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి-విస్సన్నపేట : విసన్నపేట మండలంలోని శ్రీ శ్రీనివాస ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు విద్యా సంస్థల డైరెక్టర్లు డాక్టర్ బి.వి రాజేశ్వర్ రెడ్డి, ఎన్. వెంకట్ ఆర్.పి తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో హృద్రోగ నిపుణులు డాక్టర్ కామినేని అచ్యుత్ బాబ, దంత వైద్య నిపుణులు డాక్టర్ నల్లూరి శశిధర్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎండి అహ్మద్ భాష రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మంది పాల్గొని వైద్య సేవలు పొందారు.

కరాటేలో 'శ్రీ నిధి' విద్యార్థుల ప్రతిభ




ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో తిరువూరు శ్రీ నిధి స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఆల్ ఇండియా షోటోఖాన్ కరాటే ఛాంపియన్‌షిప్ బడేటి కప్ ఆధ్వర్యంలో ఆదివారం ఏలూరులో కరాటే పోటీలు జరిగాయి. కట్టా విభాగంలో యుకేజీ విద్యార్థి నండికొల్ల నిశ్చయనిస్సి, జోనాదుల నాగ చైత్రేష్ ద్వితీయ స్థానం సాధించారు కుమటి విభాగంలో సుధాబత్తుల పవన్ ఉమా మణికంఠ, గోదా రోహన్ పునీత్ తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా విజేతలను మంగళవారం పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ ఎం కిషోర్ ప్రిన్సిపాల్ ఆర్ వెంకట నారాయణ అభినందించారు.

క్రికెటర్లకు అభినందన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న అండర్-23 కల్నల్ సికె నాయుడు మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికైన టి.వరుణ్ సాత్విక్, అండర్-19 విను మన్కడ్ వన్డే టోర్నమెంట్‌కు ఎంపికైన యన్ రాజేష్‌లను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), పట్టణ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు అభినందించారు. వరుణ్ సాత్విక్ పాల్గొనే ఆల్ ఇండియా టోర్నమెంట్ ఈ నెల 16వ తేదీ నుండి అనంతపురంలో ప్రారంభంకానుంది. అలాగే, రాజేష్ ప్రస్తుతం హర్యానాలో జరుగుతున్న ఆల్ ఇండియా వన్డే టోర్నమెంట్‌లో పాల్గొంటున్నారు. ఇద్దరూ క్రికెటర్లు ఎసిఎ, కెడిసిఎ, బి.వి.సాగర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నెక్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు.

చిట్టీల పేరుతో మోసం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట/వత్సవాయి : చిట్ ఫండ్, బంగారం స్కీముల పేరుతో రూ.5 కోట్లకుగా వసూలు చేసి వ్యాపారి పరారైన సంఘటన పెనుగంచిప్రోలు మండలం పెనుగంచిప్రోలు గ్రామంలో వెలుగుచూసింది. పోలీసుల సమాచారం మేరకు పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన చిన్నం దుర్గారావు కొన్ని సంవత్సరాలుగా మండలంలోని పలు గ్రామాల ప్రజల వద్ద చిట్ ఫండ్, నెల నెల డబ్బులు కట్టించుకొని బంగారం ఇస్తానంటూ నమ్మబలికి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారు. ఐదు రోజులుగా దుర్గారావు పరారీలో ఉన్నాడు. సెల్‌ఫోన్ సైతం పనిచేయకపోవడంలేదు. ఈ నేపథ్యంలో కుటుంబం మొత్తం కనిపించకపోవడంతో బాధితులు లబోదిబోమంటూ షాపు వద్దకు వచ్చి కన్నీటిపర్యంతమయ్యారు. చేసేదేమీలేక పోలీస్ స్టేషన్‌కి వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.



జిఎస్‌టి 2.0ను సద్వినియోగం చేసుకోవాలి

అవగాహనా సదస్సుల్లో నేతలు



పమిడిముక్కలలో...

ప్రజాశక్తి-అవనిగడ్డ: జీఎస్టీ తగ్గింపుతో కూటమి ప్రభుత్వం నిర్మాణ రంగానికి, భవన నిర్మాణ కార్మికులకు మేలు చేసిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం అవనిగడ్డలోని రెవెన్యూ హాల్లో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ అవగాహన సదస్సు జరిగింది. మంత్రి సుభాష్ మాట్లాడుతూ సిమెంటుపై పది శాతం, వెదురు ఫ్లోరింగ్ పై ఏడు శాతం, మార్బుల్స్, గ్రానైట్, ఇసుక, ఇటుకలపై ఏడు శాతం జీఎస్టీ తగ్గించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జాయింట్ కలెక్టర్ నవీన్ కుమార్, జీఎస్టీ ప్రచార కమిటీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, జాయింట్ కమిషనర్ జి కల్పన, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబా, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ స్వరూపరాణి, జనసేన ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీని 18 శాతం నుండి ఐదు శాతం వరకు తగ్గించి ధరలను అందుబాటులోకి తీసుకొచ్చాయని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. మంగళవారం కళ్యాణ మండపంలో జీఎస్టీపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షులు నాదెండ్ల సుబ్రహ్మణ్యం, జక్కు శ్రీనివాసరావు, మైనేని ఇందిరా, గంటా సురేష్, కొల్లూరు బాబ్జి పాల్గొన్నారు.

గూడూరు: గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జిఎస్‌టిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, గృహోపకరణాలు వంటి వాటిపై జిఎస్‌టి భారాన్ని తగ్గించడం సామాన్య ప్రజలకు కూడా ఎంతో ఉపయుక్తం అన్నారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ పోతన స్వామి, ఎంపిడిఒ శైలజా కుమారి, తహసీల్దార్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

మచిలీపట్నం రూరల్: జీఎస్టీ సంస్కరణల ఫలాలతో సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని గోపు సత్యనారాయణ అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం మండలం కానూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు.

సిపిఆర్‌పై అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: గుండెపోటు సంబంధిత లక్షణాలతో బాధపడుతున్న వారికి గోల్డెన్ అవర్ ముగిసే లోపు సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చని మచిలీపట్నం పింగళి వెంకయ్య వైద్య కళాశాల ప్రిన్సిపల్ టిటికే రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నర్సింగ్ విద్యార్థులకు సిపిఆర్ పై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. సర్వజన ఆసుపత్రి సూపరిండెంటెంట్ ఆశాలత ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించగా ఆమె మాట్లాడుతూ గుండెపోటు సమయంలో సిపిఆర్, గోల్డెన్ అవర్ ఆవశ్యకతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస్, నాయక్, ఆసుపత్రి ఆర్ఎంఒ నిరంజన్, వైద్యులు మురళీకృష్ణ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రోజా రమణి పాల్గొన్నారు.

కల్తీ మద్యానికి చెక్ పెట్టేందుకు సురక్ష యాప్

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: నకిలీ మద్యం తయారీ అమ్మకాలను నిరోధించేందుకు ప్రభుత్వం సురక్ష యాప్ రూపొందించినట్లు జిల్లా ఎక్సైజ్ పర్యవేక్షణ అధికారి గంగాధరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ ప్లే స్టోర్ లో ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ అని టైప్ చేసి డౌన్లోడ్ చేసుకుని బార్లు, మద్యం దుకాణాల్లో కొనుగోలు చేసేటప్పుడు సీసాపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సీసాలో ఉన్న మద్యం అసలుదా, నకిలీదా తెలుసుకోవచ్చన్నారు. ఈ సురక్ష యాప్ బుధవారం నుంచి అమల్లోకి వస్తుందన్నారు. బీరు సీసాలను ఇలా స్కాన్ చేయడం కుదరదన్నారు. బీరు ఉత్పత్తులు దొంగతనంగా కల్తీ చేయడానికి సాధ్యం కానందున వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు.

ఆలయానికి విరాళం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ గంగానమ్మ తల్లి దేవస్థానాల జీర్ణోద్ధరణ పనులకు మంగళవారం చావా వెంకటేశ్వరరావు(కొండలు) అనే దాత రూ.15,232వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, దేవస్థాన ధర్మకర్తలు మురాల నరేష్, రవి పాల్గొన్నారు.

అమర్ సేవలు నిరూపమానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని కౌతవరంకు చెందిన చిరంజీవి క్రియేషన్స్ అధినేత, ధర్మ కార్య సంస్థ ప్రతినిధి చల్లపల్లి అమర్ ప్రసాద్ చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు నిరుపమానమని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి కొనియాడారు. మంగళవారం మంగళగిరిలోని తన కార్యాలయంలో మంత్రి రామనారాయణరెడ్డిని అమర్ మర్యాద పూర్వకంగా కలిశారు. వేద పాఠశాలలకు అమర్ అందిస్తున్న సేవా కార్యక్రమాలను ఆనం కొనియాడారు. అలాగే దళితవాడల్లో హిందూ మత ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆయన పలువురికి ఆదర్శనీయమని ఆనం పేర్కొన్నారు.



సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-గుడివాడ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలుత ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ పెద్దలు జవ్వాది గంగరాజు, బెజవాడ బాజేశ్వరరావు, సూరే గాంధీ, మోహన్‌రావు, నగేష్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నివారణపై ర్యాలీ

ప్రజాశక్తి-ఉంగుటూరు: ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాల యొక్క ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్లాస్టిక్ అవగాహనపై ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ కళాశాల నుంచి పొట్టిపాడు గ్రామం వరకు కొనసాగించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థి స్వచ్ఛంద సేవకులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు మరియు పర్యావరణ సమస్యలను గ్రామస్తులకు వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణంపై ఉండే దుష్ప్రభావాలు, జంతువులపై ప్రమాదాలు మరియు వాటి స్థానంలో పునర్వినియోగ పదార్థాల (జ్యూట్, వస్త్రం, లోహం, గాజు) ఉపయోగాన్ని ప్రోత్సహించారు. గ్రామాన్ని 'ప్లాస్టిక్ ఫ్రీ విలేజ్'గా మార్చడం లక్ష్యంగా పెట్టుకుని, వ్యర్థాల వేరు చేయడం వంటి పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.వి.శ్రీహరిబాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని. పర్యావరణ పరిరక్షణలో యువత ముఖ్య పాత్ర పోషించాలని అన్నారు.

పశు వైద్య సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక నెహ్రూ పశువుల సంత ప్రాంగణంలోని పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకుల కార్యాలయం మీటింగ్ హాలులో జిల్లాలోని పశు సంవర్ధక సహాయకులకు జునోటిక్ డిసీజెస్ – వల్నమన్‌పై అంతర్జాతీయ ఎన్జీవో సంస్థ జాన్ హాఫ్ నిక్స్ యూనివర్సిటీ సంస్థ ఆధ్వర్యంలో సెమినార్ మంగళవారం నిర్వహించారు. జిల్లా పరిషత్ సిఇఒ కన్నమనాయుడు మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ పురోభివృద్ధికి, సహాయకుల పనితీరు మెరుగుపరచడానికి, ప్రభుత్వానికి రైతులకు మధ్య సంధాన కర్తలుగా ప్రత్యేక ప్రావీణ్యతతో సేవలు అందించాలంటూ సహాయకులకు, పశు సంవర్ధక శాఖ అధికారులకు వివరించారు. రెండు సెషన్స్‌లో కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ చిన నరసింహులు, గుడ్లవల్లేరు ఎంపిడిఒ ఎండి ఇమ్రాన్, గుడ్లవల్లేరు డివిజన్ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్, ఇతర వైద్య సిబ్బంది, ఎన్జీవో స్పాన్సర్ డాక్టర్ సొహైల్, డాక్టర్ హనుమంత రావు, డాక్టర్ జగన్నాధరావు, డాక్టర్ రాజీవ్ లు సహాయకులకు సదస్సు ముఖ్యాంశాలపై వివరించారు.

సిఎం సహాయనిధి పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు: నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్ ఆధ్వర్యంలో కాటూరు గ్రామానికి చెందిన కటారి శిరీష కుమార్తెకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2.25 లక్షలు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకరావు తదితరులు పాల్గొన్నారు.




సాగర్‌జలాలు పరిశీలన

ప్రజాశక్తి-ఉంగుటూరు (హనుమాన్‌జంక్షన్): నాగార్జునసాగర్ డ్యామ్ నుండి సాగునీరు విడుదల చేయడానికి కృషి చేసిన గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు ఆయకట్టుదారులు కృతజ్ఞతలు తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో సాగర్ జలాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపులపాడు మండలంలో మల్లవల్లి, రంగన్నగూడెం వరకు మాత్రమే నీరు చేరుతున్నప్పటికీ, బండారుగూడెం, కోడూరుపాడు, వీరవల్లి, రేమల్లి, వేలేరు గ్రామాలకు కూడా నీటి విడుదల కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. పై ఆయకట్టుదారులు నీటిని వృథా చేయకుండా చివరి ప్రాంతానికి నీరు చేరడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

లక్ష్మణదాసుకు నివాళి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మచిలీపట్నంకు చెందిన విశ్రాంత సైనికుడు, సమాజ సేవకుడు కొండదాసుల లక్ష్మణదాసుకు జనసేన పార్టీ ఇంచార్జ్ డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. లక్ష్మణదాసు ప్రథమ వర్ధంతి సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ రక్షణ విభాగంలో సైనికుడిగా దేశానికి సేవలందించి పదవీ విరమణ చేసిన అనంతరం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. తన మరణాంతరం తన శరీరాన్ని వైద్య కళాశాలకు అప్పజెప్పాలని కుటుంబ సభ్యులకు తెలపడంతో వారి తనయుడు నాగభూషణం కుటుంబ సభ్యులు మచిలీపట్నం వైద్య కళాశాలకు అప్పజెప్పి తండ్రి కోరికను నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్,టిడిపి నాయకులు రాయపూడి చిన్ని, రమణ, ఘంట వెంకట సురేష్, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణా వర్సిటీలో సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా కమిటీ కృష్ణా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కోన రాంజీని మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు యూనివర్సిటీలో ఉన్న సమస్యలను ప్రస్తావిస్తూ ముందుగా యూనివర్సిటీ హాస్టల్ ప్రధాన సమస్యగా ఉందని యూనివర్సిటీలో హాస్టల్ సమస్యను పరిష్కరించాలని కోరటం జరిగింది. అలాగే రవాణా సౌకర్యం పెంచాలని విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా బస్సులను నడపాలని కోరారు. అనంతరం ఉపకులపతి కోన రాంజీకి పార్వాంశం చరిత్ర సైన్స్ అనే చిన్న పుస్తకాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రదీప్, ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా కమిటీ సభ్యులు బషీన్ తదితరులు పాల్గొన్నారు.



మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-గుడివాడ : బేతవోలులోని పాత ఇందిరానగర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుచూ భవిష్యత్ భద్రతా దళం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం వద్ద పాత ఇందిరానగర్ కాలని వాసులతో కలసి భవిష్యత్ భద్రతా దళం వ్యవస్థాపకుడు వైవి మురళీకృష్ణ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి పాత ఇందిరానగర్ కాలనీ వాసులకు రోడ్లు, డ్రైనుల్లు, లైట్లు లేక అవస్థలు పడుతున్నారన్నారు. అనంతరం ఆర్‌డివో బాలసుబ్రహ్మణ్యం వినతి పత్రాన్ని అందజేశారు.

ఉపాధి పనుల సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనుల 17వ విడత సామాజిక తనిఖీ సోషల్ ఆడిట్ ద్వారా 21 గ్రామ పంచాయతీలలో రికవరీకి 12.48 లక్షల రూపాయలకు డ్వామా పిడి ఎన్వి శివప్రసాద్ యాదవ్ ఆదేశించినట్లు ఎపీవో దేవానంద్ రాజు తెలిపారు. అలాగే జరిమానాగా 1.25 లక్షల రూపాయలు, 11 లక్షల రూపాయలకు సంబంధించి మరలా విచారణ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ శాట్ అడిషనల్ డైరెక్టర్ ఎన్.రామారావు, దయాల సుహాసిని, జే విమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

పెదముత్తేవి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌పై సస్పెన్షన్ వేటు పడింది. పక్షవాతంతో మంచంలో ఉన్న రోగి పనులకు వచ్చినట్లు మస్టర్ వేయటం, చనిపోయిన ఇద్దరి జాబు కార్డుదారులకు కూడా పనులకు వచ్చినట్లు హాజరు వేయటం, అంగన్వాడీ కార్యకర్త, వెలుగు సీపర్‌లను పనులకు తీసుకొనుట లాంటి సంఘటనలు వెలుగు చూడటంతో డ్వామా పీడీ శివప్రసాద్‌యాదవ్ ఫీల్డ్ అసిస్టెంట్ వి.సీతారామదాసును సస్పెండ్ చేశారు. నిధులను తిరిగి చెల్లించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. టెక్నికల్ అసిస్టెంట్ నాగలక్ష్మికి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. వేములమడలో ఎన్ఆర్ఈజీఎస్ తరపున 46 నిమ్మ మొక్కలు సాగు చేస్తున్న కొనకళ్ల శ్రీనివాసరావు, 18 నిమ్మ మొక్కలు సాగు చేస్తున్న నారగం హరికృష్ణ ప్రసాద్‌లకు గత 14 నెలలుగా బిల్లులు చేయకపోవడంతో ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేసి రెండు రోజుల్లో బిల్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మొవ్వ మండలంలో మహాత్మా గాంధీ జాతీయ హామీ ఉపాధి చట్టం ద్వారా 2024-2025 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన పనులను గత నెల 22 నుంచి ఈ నెల 13 వరకు సామాజిక తనిఖీలు నిర్వహించారు.



ఉపాధి హామీ పనులపై విచారిస్తున్న అధికారులు

నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సు రద్దు

- కలెక్టర్ జి.లక్ష్మీశ



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : బాణసంచా అమ్మకదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పకపాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిల్వలు, అమ్మకాలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు షాప్ సీజ్, ల్కెసెన్స్ రద్దుకు వెనకాడబోమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ హెచ్చరించారు. దీపావళి పండుగ నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం భవానీపురం ఐరన్ యార్డ్‌లోగల బాణసంచా గోడౌన్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు పెద్దయెత్తున బాణాసంచా కోనుగోలు చేస్తారని, దీనిని దృష్టిలో పెట్టుకుని బాణసంచ విక్రయదారులు అక్రమ నిల్వలు చేయడంతోపాటు అనుమతులు లేకుండా విక్రయించే అవకాశం ఉంటుందన్నారు. రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, అగ్నిమాపక, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమ నిల్వలు,అమ్మకాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. అమ్మకందారులు ప్రభుత్వం నుండి తప్పనిసరిగా ల్కెసెన్స్ పొందాల్సి ఉంటుందని, అధికారులు గుర్తించిన మైదానాలలో మాత్రమే బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ అధికారులు షార్ట్ సర్క్యూట్ వంటి సంఘటనలకు తావులేకుండా ముందుగానే తనిఖీలను నిర్వహించి అమ్మకందారులు తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

బాణాసంచా విక్రయాలకు అనుమతులు తీసుకోవాలి

ప్రజాశక్తి-తిరువూరు : బాణాసంచా విక్రయాలకు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని తిరువూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కె.మాధురి తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకుని తాత్కాలిక బాణాసంచా లైసెన్సుల జారీ విషయంపై వివిధ శాఖల అధికారులతో మంగళవారం స్థానిక తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. తాత్కాలిక లైసెన్సు, బాణాసంచా విక్రయ పాపులను సురక్షితమైన ప్రదేశంలో ఏర్పాటు చేయించాలని రెవెన్యూ అగ్నిమాపక, విద్యుత్ శాఖ అధికారులకు ఆమె సూచించారు. దుకాణాల వద్ద తప్పనిసరిగా ఫైర్ ఎక్యూప్మెంట్, నీరు, ఇసుక బకెట్లు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. దుకాణదారులకు ఈ అంశాలపై ముందుగానే అవగాహన కల్పించాలని సూచించారు.



సిఐటియు తూర్పు నగర మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

విజయవాడ : ఈనెల 19న జరిగే సిఐటియు విజయవాడ తూర్పు నగర 16వ మహాసభ కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. గుణదల భవన నిర్మాణ కార్మికుల అడ్డా జరిగిన ఈ కార్యక్రమంలో తూర్పు నగర అధ్యక్షులు విబి రాజు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.పాండురంగారావు, కె.రాజేష్, ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

చెస్ టోర్నీలో 'స్పార్క్ చెస్' విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఈ నెల 12న భీమవరంలో జరిగిన ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నీలో స్పార్క్ చెస్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరచి పతకాలు సాధించారని స్పార్క్ చెస్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ తెలిపారు. అండర్ –7 కేటగిరిలో తల్లా నాగ షణ్ముఖ మొదటి స్థానం సాధించిందని తెలిపారు. తల్లా నిశ్చల అండర్ –15 కేటగిరి విభాగంలో రెండవ స్థానం, మరో విద్యార్థి ఎ.హనీల రెండవ స్థానం సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరచిన వారిని అభినందించారు. భవిష్యత్తులో జరుగనున్న పోటీలలో ప్రతిభ కనపరచాలని కోరారు.

దుర్గమ్మ సేవలో కేరళ డిజిపి



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : తెలుగు రాష్ట్రాలకు చెందిన, కేరళ డిజిపి రావాడ ఆజాద్ చంద్రశేఖర్ మంగళవారం బెజవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రికి చంద్రశేఖర్ సతీసమేతంగా విచ్చేయగా ఆలయ కార్యనిర్వహణధికారి వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, బోర్డు సభ్యులు, పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం దుర్గగుడి ఈవో, చైర్మన్ ఆజాద్‌ను అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, ఈఓ దేవస్థానంలో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాల వివరాలను చంద్రశేఖర్‌కు వివరించారు. దుర్గ గుడిలో జరుగుతున్న అభివృద్ధి పట్ల కేరళ డిజిపి అజాద్ చంద్రశేఖర్ సంతృప్తి వ్యక్తం చేసిన్నట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు.

అవగాహనతోనే సైబర్ మోసాల నుండి రక్షణ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : అధునాతన సాంకేతిక విజ్ఞానం పట్ల అవగాహన పెంచుకొని, సరైన జాగ్రత్తలు పాటించడం ద్వారా సైబర్ మోసాల బారిన పడకుండా రక్షణ పొందవచ్చని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్.కొండలరావు అన్నారు. పోలీస్ శాఖ సహకారంతో కెబిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యాన మంగళవారం సైబర్ క్రైంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొండలరావు మాట్లాడుతూ సోషల్ మీడియా, గేమ్స్, ఆన్‌లైన్ క్లాసులు, యాప్స్ వంటి వాటిని విద్యార్థులు తరచుగా ఉపయోగించడం వల్ల సైబర్ మోసాల బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. విద్యార్థులు తరచుగా పొందే ఫిషింగ్ మెసేజ్‌లు లేదా ఇమెయిల్స్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. మీ అకౌంట్ బ్లాక్ అయింది, మీరు లక్కీ డ్రాలో గెలిచారు. వంటి సందేశాలు తరచుగా మోసగాళ్లు పంపిస్తారని, అలాంటి లింక్‌లపై క్లిక్ చేయకూడదని సూచించారు.

ప్రధాని సభకు 150 ఆర్‌టిసి బస్సుల కేటాయింపు తగదు : సిపిఎం

విజయవాడ : ఈనెల 16న కర్నూలులో జరిగే ప్రధాని మోడీ సభకు ప్రజలను తరలించేందుకు ఎన్‌టిఆర్ జిల్లా నుండి 150 ఆర్‌టిసి బస్సులను తరలించి మంగళవారం నుండి 17వ తేదీ వరకు ప్రత్యేకంగా కేటాయించడం అత్యంత దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పండుగల సీజన్తో ఇప్పటికే బస్సులన్నీ రద్దీగా ఉన్నాయని, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బస్సులన్నీ ప్రయాణీకులతో కిటకిటలాడుతున్నాయని, ప్రజలు, ముఖ్యంగా మహిళలు, వద్ధులు కూడా నిలబడి ప్రయాణిస్తున్న పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎన్టీఆర్ జిల్లా నుండి 150 ఆర్‌టిసి బస్సులను కర్నూలుకు పంపి అక్కడి అధికారులకు సరెండర్ చేయడమంటే ప్రయాణీకులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడమే అవుతుందని డివి.కృష్ణ విమర్శించారు. నాలుగు రోజులపాటు ప్రయాణీకులు ఎవరికి వారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని పత్రికా ప్రకటన కూడా జారీ చేయడం ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధాని మెప్పుకోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

పెట్టుబడి సాధనాలపై అవగాహన పెంచుకోవాలి



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విద్యార్థులు పెట్టుబడి సాధానాలపై అవగాహన పెంచుకోవాలని కార్పొరేట్ ట్రైనర్ విజయకుమార్ అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మేనేజమెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ పేరుతో అవగాహనా సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ పెట్టుబడి ప్రాముఖ్యతను వివరించారు. వ్యక్తిగత ఆర్థిక నిర్ణయాల సామర్థ్యంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు స్టాక్ మార్కెట్ వంటి ఇతర పెట్టుబడి సాధానాలపై పట్టు సాధించాలని సూచించారు. కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులకు పెట్టుబడి రంగానికి సంబంధించి అవగాహన కల్పించేందుకు ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్, అధ్యాపకులు ఎస్ వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీలను భర్తీ చేయాలి



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ

రాష్ట్ర ప్రభుత్వం విధించిన మార్గదర్శకాలకు అనుగుణంగా సంఘం ఎన్నికలు నిర్వహించి, రాష్ట్రంలోని 13 జిల్లాలలో కార్యవర్గాలను సైతం ఏర్పాటు చేసుకుంటున్న తమ సంఘాన్ని చీల్చేందుకు జరుగుతున్న కుట్రలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ అడ్డుకుంటుందని సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్.రాధమ్మ అన్నారు. గాంధీనగర్‌లోని ఎన్జీవో హెూంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నర్సులు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళు తున్నప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన నిరాశాజనకంగా ఉందన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ కోటమ్మ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో తమ సంఘం తరఫున పోటీ చేసి పరాజయం పాలైన డి. మంజులా దేవి అనే పేరు గల స్టాఫ్ నర్సు నాయకురాలిగా చెప్పుకుంటున్నారని, కొంతమంది మంత్రులతో నర్సుల సమస్యలపై చర్చిస్తున్నట్లు చెప్పుకుంటున్నారని, ఈమెకు తమ సంఘంతో సంబంధం లేదని పేర్కొన్నారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు పి.లత, వి.పి.చంద్రసాయి, జి.శాంతిభవాని, కొత్తపల్లి మంజేష్, పి.శాంతకుమారి, సంయుక్త కార్యదర్శులు ఎం.దయావతమ్మ, వై. పద్మజ, డి. వరలక్ష్మి, జె. జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జిఎస్‌టి.. సూపర్ సేవింగ్స్‌పై బిల్డర్లకు అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ నూతన భవనంలోని మీటింగ్ హాల్‌లో నగరంలోని బిల్డర్స్ తో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ లో పన్నుల స్లాబ్ ను తగ్గించిన శుభ సందర్భంగా ఇక బిల్డర్లకు కూడా ప్రత్యేకమైన సేవింగ్స్ చేసుకునే అవకాశం ఉంటుందని నిత్యావసరాలపై ప్రజలకు అవసరమయ్యే ప్రతి వస్తువులపై జిఎస్టి లో స్లాబ్ తగ్గించడం ద్వారా ప్రజలకు మంచి ఆదా ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, బిల్డర్లు, పాల్గొన్నారు.

విద్యా అడ్డంకులను తొలగించడం 'ప్యూర్' లక్ష్యం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: భౌతిక, సామాజిక ఆర్థిక విద్యకు ఉన్న అడ్డంకులను తొలగించడంలో ప్యూర్ పనిచేస్తుంది అని ప్యూర్ వ్యవస్థాపకురాలు, సిఇఒ డాక్టర్ శైలా తాళ్లూరి తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఇబ్రహీంపట్నంలోని భవిత స్పెషల్ నీడ్స్ సెంటర్‌కు రూ.1.5 లక్షల విలువైన సహాయక పరికరాలు, తరగతి గది ఫర్నిచర్‌ను ప్యూర్ (పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్) మంగళవారం సెంటర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శైలా తాళ్లూరి మాట్లాడుతూ.. విద్య, ఉపాధి, సాధికారతను ప్రోత్సహించడానికి పని చేస్తున్న ఒక ప్రపంచ లాభాపేక్షలేని సంస్థ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ పి వనజ, ఇబ్రహీంపట్నం మండల విద్యా అధికారిణి చెరుకూరి పుష్పలత, ఎన్టీఆర్ జిల్లా ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ కె నారాయణ, ఎంపీపీస్ హెచ్‌ఎం సత్యవతి, పాల్గొన్నారు.

నేడు ఎఫ్ఎస్ఎస్ఎఐపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వివిధ ఆహార పదార్థాల అమ్మకాలపై నగర పరిధిలో గల వీధి విక్రయదారులకు ఎఫ్ఎస్ఎస్ఎఐపై బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శిక్షణ, అవగాహన కల్పిస్తారని, ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... ఎఫ్ఎస్ఎస్ఎఐ సంస్థ ద్వారా శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఫుడ్ లైసెన్స్ ఏ విధంగా తీసుకోవాలి, ప్యాకింగ్ ఎలా చేయాలి, బ్రాండింగ్ ని ఎలా చేయించుకోవాలి, పరిశుభ్రత ఎలా పాటించాలి, తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం ఇవ్వబడును. పరిశుభ్రత పాటించేందుకు విధివిక్రయదారులకు ఒక కిట్ను అందించెదరు. కావున ఆహార పదార్థాలు తయారు చేసి అమ్మే వీధివిక్రదారులందరూ హాజరు కావాల్సిందిగా వినపము.